విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

ఆదివారం 14 జనవరి 2024 8పేజీలు

# చుక్కల తోటలా... చక్కని ముగ్గులు

**-అవనిపై పరచిన అతివలు - -సంక్రాంతి సందడి తెచ్చిన ముగ్గుల పోటీ**

**-విజేతలకు బహుమతులు ఇచ్చిన చెవిరెడ్డి లక్ష్మీ**



విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంటలో శనివారం నిర్వహించిన ముగ్గుల పోటీలో మహిళలు పోటాపోటీగా రంగవల్లులు తీర్చిదిద్ది కనువిందు చేశారు.పదుల సంఖ్యలో మహిళలు,విద్యార్థినులు పాల్గొన్న ఈ పోటీల్లో వేసిన ముగ్గులతో నేలపై హరివిల్లు విరిసింది.మహిళలు వేసిన ముగ్గులు అతిథులను,ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి.తెలుగు సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుటుంబం చేస్తున్న కృషిని ప్రతి ఒక్కరూ అభినందించారు. అరచేతి వేళ్లను కుంచెలుగా.. ఆకాశంలోని చుక్కలను అవనిపై చేర్చినట్టు అందమైన భావాలు కలిగిన అతివలు ముగ్గులు వేసి కనువిందు చేశారు.తుమ్మలగుంట శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయం ముందు ముత్యాల ముగ్గుల పోటీలు..

2లో

# పుంగనూరులో భారత రాజ్యాంగం వర్తించదా ?

**సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్. నాగరాజు**

విశాలాంధ్ర -చిత్తూరు: పుంగనూరు నియోజకవర్గంలో భారత చైతన్య యువజన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బి .రామచంద్ర యాదవ్ ధర్మ పోరాట సభను నిర్వహించడానికి బిసివైపి కార్యక ర్తలు సన్నాహాలు చేస్తున్న సందర్భంగా పుంగనూరు పోలీసులు అడ్డుకోవడం సరైనది కాదని భారత కమ్యూనిస్టు పార్టీ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ నాగరాజు తీవ్రంగా ఖండించారు బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం చట్ట ప్రకారం సమావేశాలు, సభలు నిర్వహించుకోవడానికి స్వేచ్ఛగా భావ ప్రకటన చెప్పుకోవడానికి హక్కు ఉన్నప్పటికీ పుంగనూ రులో మాత్రం పోలీసులు వ్యవహరించిన తీరు సబబు కాదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార పార్టీకి సంబంధించిన వారు సభలు, సమావేశాలు పుట్టినరోజులు ,బస్సు యాత్రలు, సామా జిక యాత్రలు నడిరోడ్డులో ప్రజలకు ఇబ్బంది కలిగించి, ట్రాఫిక్ నకు అంతరాయం కలిగించి జరుపుకోవడానికి అవకాశం ఇస్తున్న పోలీసులు పుంగనూరులో మాత్రం ప్రైవేటు స్థలంలో బీసీవైపి పార్టీ నాయకులు ధర్మ పోరాట సభను నిర్వహించు కోవడానికి ఎందుకు అడ్డు తగులుతున్నారని ప్రశ్నించారు. అసలు పుంగనూరులో భారత రాజ్యాంగం చట్టం వర్తించదా అని సూటిగా ప్రశ్నించారు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీలు ఎవ్వరు సభ లు ,సమావేశాలు,ధర్నాలు ,పోరాటాలు, ఉద్యమాలు, యాత్రలు చేయకూడదని భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగా జీవో నెంబరు ఒకటిని తీసుకొచ్చిందని అప్పటిలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ ఎక్స్ ఎమ్మెల్యే హైకోర్టు లో దావ వేస్తే హైకోర్టు న్యాయమూర్తి జీవో నెంబర్ ఒకటిని రద్దు చేశారని అధికారులకు గుర్తు చేశారు. పుంగనూరులో బిసివైపి కార్యకర్తలను అక్రమంగా అరెస్ట్ చేయడానికి తీవ్రంగా ఖండి ంచారు భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా భారత రాజ్యాంగ చట్టాన్ని గౌరవించాలని డిమాండ్ చేశారు.

# కొట్టి... కేసులు పెట్టి పోలీసుల దుశ్చర్య!

**మా కార్యకర్తలను కొట్టి.. మళ్లీ తిరిగి మాపైనే కేసులా? - రామచంద్రయాదవ్ సహా 30 మందిపై పోలీసుల అక్రమ కేసులు**

**బిసివై కార్యకర్తలపై దౌర్జన్యం చేసి.. పోలీసుల చేతే ఫిర్యాదు చేయించడం సిగ్గుచేటు!**

**ప్రజాస్వామ్యానికి బ్లాక్ డేగా అభివర్ణించిన రామచంద్రయాదవ్!**

విశాలాంధ్ర - పుంగనూరు:- బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షులు బి రామచంద్ర యాదవ్ శనివారం రోజున విలేకరుల సమావేశం నిర్వహించి ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూప్రైవేటు భూమిలోకి పోలీసులు చొరబడ్డారు. ఇష్టానుసారం భూతులు మాట్లాడారు. అడ్డు వచ్చిన వారిపై పిడిగుద్దులు కురిపిం చారు. బలవంతంగా ఈడ్చు కెళ్లి వాహనాల్లో కుక్కారు. చెప్పులతోనూ కొట్టారు. చివరకు తిరిగి కేసులు మాపైపెట్టారు. పుంగనూరులో పోలీసుల ప్రవర్తన యావత్ పోలీస్ శాఖకే మచ్చతెస్తోంది. ధర్మపోరాట సభను అడ్డుకొని... అడ్డొచ్చిన వారిని కొట్టుకుంటూ తీసుకెళ్లడమే కాకుండా ముప్పై మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. పుంగనూరు మండలం చదళ్ల గ్రామంలో భారత చైతన్య యువజనపార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్ తలపెట్టిన ధర్మపోరాట సభను పోలీసులు అడ్డుకున్నారు. ఏర్పాట్లు చేస్తున్న వారిపై జులుం ప్రదర్శించారు. దొరికిన వాళ్లను దొరికినట్టు పిడిగుద్దులు గుద్దుకుంటూ బలవంతంగా వాహనాల్లో కుక్కారు. సొమ్మసిల్లి పడిపోయినా కనికరించకుండా అమానవీయంగా ప్రవర్తించారు. చివరకు చెప్పుతోనూ కొట్టారు.ఇంత జరిగినా పోలీసులు నిస్సిగ్గుగా బిసివై పార్టీ అధినేత రామచంద్రయాదవ్ అనే నాతో సహా ముప్పై మందిపై కేసులు పెట్టారు. పుంగనూరు పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ ఫిర్యాదు చేశారరంటూ అక్రమ కేసులు బనాయించారు. మరుసటి రోజు జరిగే సభకు అనుమతి లేదంటూ ముందు రోజే హంగామా చేశారు. ముప్పై మందిపై మొత్తం నాలుగు సెక్షన్ల కింద కేసులు పెట్టారు. పోలీసుల తీరుపై న్యాయపోరాటం చేస్తామన్నారు. పుంగనూరు పెద్దిరెడ్డి జాగీరు కాదు. పోలీసులు వైసీపీ కార్యకర్తల్లా ప్రవర్తి స్తున్నారు. సభకు ఏర్పాట్లు చేస్తున్న మా పార్టీ కార్యకర్తలపై దురుసుగా ప్రవ ర్తించారు. అమానవీయంగా వ్యవహరించారు. పోలీసుల్లా కాకుండా పెద్దిరెడ్డి సొంత మనుషుల్లా వ్యవహరించారు. మానవహక్కులను కాలరాస్తూ మా కార్యకర్తలను చెప్పులతో కొట్టారు. మా వారిపై దాడి చేసి గాయపరిచి మళ్లీ మాపైనే తప్పుడు కేసులు పెట్టారు. ప్రజాస్వామ్యానికి పోలీసులు విఘాతం కలిగిస్తున్నారు. అప్రజాస్వామికంగా వ్యవహరిస్తూ పోలీసులు దుశ్చర్యకు పాల్పడ్డారు. ఎర్రచందనం దొంగలను పట్టుకునే దమ్ములేని పోలీసులు.. మా పై ప్రతాపం చూపుతున్నారు. పోలీసుల ఆగడాలను ఇక కాలం చెల్లింది. పుంగనూరులోనే కచ్చితంగా సభ పెడతాను. పెద్దిరెడ్డి అరాచకాలను ఎండగడుతాను. నా నియోజకవర్గ ప్రజలతో మమేకమవుతాను. ప్రజలే నా బలం" అని రామచంద్రయాదవ్ పేర్కొన్నారు.

# జల్లికట్టు నిషేధం

8లో

# కళకళలాడిన దుకాణాలు

**సంతరించుకున్న సంక్రాంతి శోభ**

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ :- మండలంలో సంక్రాంతి శోభ సంతరించుకున్నది. శనివారం బజారి వీధులలో దుకాణాలలో వారి వారి సామర్థ్యంతో పండుగ సామాగ్రి కొనుగోలు చేశారు,గ్రామాల్లోకి కొత్త వ్యక్తులు, బంధువులు, వివిధ పట్టణాల నుంచి పల్లెకు వచ్చిన జనాలతో మది నిండుగా సంతోషంతో పెద్దలు, పిల్లాపాపలతో గడిపేందుకు అందరూ స్వస్థలాలకు చేరుకుంటున్నారు. రహదారులు ర ద్దీగా మారగా.. మార్కెట్‌లు కిటకిటలాడుతున్నాయి. మండలంలో సంక్రాంతి శోభ కనిపిస్తోంది.సంక్రాంతి పండుగ అంటే మూడు రోజుల సంబరాలు.. నేల తల్లిపై 'హరివిల్లుల రంగులు'ఎన్నో రకాల వంటకాల రుచులు.. మరీ ముఖ్యంగా ప్రతి ఇంట్లో అరిసెల వాసన.. తెల్లవారుజామున ఇంటి ముంగిట డూ డూ బసవన్నల సందడి. జీవనోపాధి కోసం వలస వెళ్లిన కుటుంబాలన్నీ పండుగను ఘనంగా జరుపుకొనుటకు స్వగ్రామాలకు చేరుకుంటున్నారు పల్లెటూళ్లలో పొద్దున్నే ఎదురుచూసే అమ్మమ్మ, తాతయ్యల నోరారా పలకరించి వారి బోసి నవ్వులను తిలకించి పులకించిపోయే రోజు రానే వచ్చింది. అయితే.. సంక్రాంతి వేడుకకు వరుస సెలవులతో అప్పుడే పల్లెలకు ప్రయాణాలు మొదలయ్యాయి. మహిళలు తమకు ఇష్టమైన రంగవల్లిలను ధరించి ఆనందాన్ని పంచుకున్నారు. గ్రామాల్లో ముగ్గుల పోటీ మొదలైంది. బహుమతుల ప్రధానం కూడా ఉండడంతో ముఖ్యంగా యువతుల మధ్య పోటీ వాతావరణం నెలకొంది. జగనన్న అందించే విద్యా దీవెన మహిళలకు అందించే ఆర్థిక పథకాలు సంక్రాంతికి అందడంతోఈ పండుగకు కొత్త కళ కనిపించింది. విదేశాలలో చదువుకుంటున్న విద్యార్థులు, వివిధ రంగాల్లో ఉద్యోగాలు చేస్తున్నవారు, ఇతర సిటీలో బ్రతుకుతెరువు కోసం వెళ్లినటువంటివారు,తోబుట్టువులు ఇళ్లకు చేరుకోగానే వారి ముఖాలు సంతోషంతో నిండిపోయాయి. ఇక గ్రామీణ ప్రాంతాల్లో హరిదాసులు, గంగిరెద్దులు, పగటిపూట పండగ సందడి, కనిపిస్తుంది. అయితే పల్లెలు సంక్రాంతి అందాలతో కళకళలాడుతున్నది కొత్త అల్లుళ్లు కొత్తగా పెళ్లి చేసుకున్న వారు,గ్రామీణ ప్రాంతాలలో ఆనందానికి అవధులు లేకుండా ఉన్నాయి.

## చుక్కల తోటలా... చక్కని ముగ్గులు

**(మొదటి పేజీ తరువాయి)** విశేషంగా ఆకట్టుకున్నా యి.అతివలు తమ ప్రతిభను అరచేతితో అందంగా ఆవిష్కరించిన తరుణంలో ముచ్చటైన ముగ్గులు వెల్లివిరిసాయి. తుమ్మలగుంటలో నిర్వహించిన ముగ్గుల పోటీ కార్యక్రమం విజయవంతమైంది.ఈ పోటీలో చంద్రగిరి నియోజకవర్గంలోని మహిళలు, బాలికలు పెద్దఎత్తున పాల్గొన్నారు. మధ్యాహ్నం 2గంటలకు ప్రారంభమైన పోటీ సాయంత్రం 6గంటలకు ముగిసింది.న్యాయ నిర్ణేతలు ప్రథమ,ద్వితీయ, తృతీయ ముగ్గులను ఎంపిక చేశారు. మహిళలు వేసిన ముగ్గులను గంట పాటు నిషితంగా పరిశీలించి ఉత్తమ ప్రతిభ కనబరచిన మూడు ముగ్గులను ఎంపిక చేశారు.ప్రథమ బహుమతి మిక్సీ,రెండవ బహుమతి కుక్కర్, మూడవ బహుమతి కిచెన్ సెట్, నాలుగవ బహుమతి సూట్ కేస్ లతో పాటు ప్రోత్సాహక బహుమతులను పంపిణీ చేశారు.

## భోగి మంటల్లో ఎస్మా ప్రతులు దగ్ధం చేసి అంగన్వాడీల నిరసన

**విశాలాంధ్ర- సత్యవేడు:**తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ గత 32 రోజులుగా సమ్మె నిర్వహిస్తున్న అంగన్వాడి కార్యకర్తలు సత్వేడులో శనివారం వినూత్న రీతిలో నిసన తెలిపారు. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన దీక్ష శిబిరంలో విధుల్లో చేరాలంటూ అంగన్వాడి కార్యకర్తలపై ప్రభుత్వం ప్రయోగించిన ఎస్మా చట్టం ప్రతులను సీఐటీయూ ఆధ్వర్యంలో భోగి మంటల్లో దగ్ధం చేసి ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటి డివిజన్ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ భోగి కాల్చుకోవడానికే ప్రభుత్వం ఎస్మా చట్టం ప్రయోగించడానికి జీవో నెంబరు2 తీసుకొచ్చిందని ఎద్దేవ చేశారు. అంగన్వాడీల న్యాయ మైన డిమాండ్లు పరిష్కరించలేని జగన్ ప్రభుత్వం.. ఎస్మా ప్రయోగిం చాలని చూస్తోందని ధ్వజమెత్తారు. సమ్మెను అణగదొక్కేందుకు ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా ఎదుర్కొనే సత్తా అంగన్వాడీలకు ఉందని స్పష్టం చేశారు.ఎన్ని ఎస్మా చట్టాలను ప్రయోగించిన పోరాటం ఆగే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.అంగన్వాడి సమస్యలపై ప్రభుత్వం అరుసార్లు తూతూ మంత్రంగా చర్చలు జరపిన చర్చలు సఫలం కాలేదన్నారు.సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని ఆయన ఆరోపించారు.సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడి కార్యకర్తలకు కనీస వేతనాలు ఇవ్వాలన్నారు.అధికారంలోకి రాక మునుపు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు.అంగన్వాడి కార్యకర్తలు సమస్యలను పరిష్కరించక పోగా ఎస్మా చట్టాన్ని తీసుకొచ్చి ప్రయోగించడం సమంజసం కాలేదన్నారు.ఈ తాటాకు చప్పుళ్లకు అంగన్వాడి కార్యకర్తలు ఎవరు బెదిరేది లేదన్నారు.ఇప్పటికైనా అంగన్వాడి సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం చొరవ చూపాలన్నారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మురళి,అంగన్వాడి కార్యకర్తలు నిర్మల,భువన,సరళ,శాంతి ఝాన్సీ కాంతమ్మ భారతి నాగరాజు మంజుల చందా మరి విజయ పార్వతి అనురాధ సుజాత,బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కలవకొండ గ్రామంలో పాశిం సునీల్ కుమార్

**విశాలాంధ్ర-చిల్లకూరు:** కలవకొండ గ్రామంలో శనివారం గూడూరు నియోజకవర్గం తెలుగుదేశం ఇంఛార్జి పాశిం సునీల్ కుమార్, మండలపార్టీ అధ్యక్షుడు ఉఛ్ఛారు వెంకటేశ్వరరెడ్డి, టిడిపి నాయకులు నెలటూరు చిరంజీవి, సుప్రజ , అన్నం మునిశేఖర్ గౌడ్, మేకల కుమార్ తదితరులతో కలసి తెలుగుదేశం పార్టీకి మద్దతు పలికి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి ని చేసేందుకు గడప గడపకు ప్రచారం నిర్వహించారు. క్రమ శిక్షణ కలిగిన పార్టీ కార్యకర్తగా , తనవంతు క్రుషి చేస్తూ ముందుకు పోతున్నట్టు సునీల్ పేర్కొన్నారు.

## భోగిమంటలు శిల్పారామంలో ఉత్సాహంగా పాల్గొన్న యువత

విశాలాంధ్ర- జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆదేశాలు మేరకు, పిఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ సూచనల మేరకు తిరుపతిలో శనివారం స్థానిక 14వ డివిజన్ నందు ఆకేపాటి సుభాషిని ఆధ్వర్యంలో ఆ వార్డ్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి అధ్యక్షతన సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, తిరుపతి నియోజకవర్గం ఇంచార్జ్ కిరణ్ రాయల్, నగర అధ్యక్షుడు రాజారెడ్డి హాజరయ్యారు. ఈ ముగ్గుల పోటీలలో నిలిచిన మహిళా మణులకు వారు బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ హరిప్రసాద్, కిరణ్ రాయల్, రాజారెడ్డి, సుభాషిని లు మాట్లాడుతూ తెలుగువారి ఇంట పెద్ద పండుగగా జరుపుకునే సంక్రాంతి పండుగ వేడుకలను మా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు తిరుపతిలో నిర్వహించడం జరిగిందన్నారు. ముగ్గుల పోటీలలో గెలిచిన మహిళలకు ప్రత్యేక బహుమతులను అందించడం చాలా ఆనందాన్ని కలిగించిందన్నారు. ముఖ్యంగా మహిళలకు జనసేన పార్టీలో మా అధినేత పవన్ కళ్యాణ్ పెద్దపీట వేస్తారని, ప్రతి కార్యక్రమానికి మహిళలు ముందుండేలా కార్యచరణ రూపు దిద్దుతారని, జనసేన కుటుంబం స్థానిక మహిళలతో కలిసి ఈ సంక్రాంతి పండుగ వేడుకలను జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు బలరాం, పవన్, కిషోర్, మనోజ్, వీర మహిళలు రాయలసీమ రీజినల్ కోఆర్డినేటర్ కుప్పాల జోతీ, లక్ష్మి, మధులత, చందన, కోకిల, దుర్గ, దివ్య ముఖ్య నేతలు మధుబాబు, బాబ్జి, ఆనంద్, కొండ రాజమోహన్, దినేష్ జైన్, పార్థు, గుట్టా నాగరాజు, హిమవంత్, వంశీ, హేమంత్, గోపి, పురుషోత్తం, సాయి, నవీన్, దిలీప్, సురేష్ మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## రేపు పాళెం ఆనందగిరి ఆలయం అయ్యప్ప దర్శనానికి మంత్రి రాక

**విశాలాంధ్ర- పులిచెర్ల- కల్లూరు:**-పులిచెర్ల మండలం పాళెం పంచాయితీలో శ్రీ హరిహర సుతన్ అయ్యప్ప స్వామి ఆనందగిరి నిలయానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సంక్రాంతి మకర జ్యోతి దర్శన వేడుకల్లో సోమవారం ఉదయం 7 గంటలకు పాల్గొంటారని జెడ్పిటిసి మురళీధర్, ఎంపీపీ సురేంద్ర నాథ్ రెడ్డి, వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు నాదముని రెడ్డి తెలిపారు.

## జనవాసాల మధ్య మురికి నీరు దుర్వాసనని గ్రామస్తులు ఆందోళన

**విశాలాంధ్ర - వరదయ్య పాలెం :**బత్తలవల్లం పులి చంగయ్య ఇంటి దగ్గర పంచాయితీ త్రాగునీటి పైపు లీకేజ్ కావడంతో మంచినీరు మురికి నీటి గుంటగా మారింది.మరమ్మతులు చేయకపోవడంతో మూడు నెలలుగా మురికి నీరు నిల్వ ఉండడం వలన ఆప్రాంత ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. బత్తలవల్లం సచివాలయం పాలకులకు, సంబంధిత అధికారులకు ఎన్ని సార్లు విన్నవించినా ఎవరు పట్టించుకోవటం లేదని పలువురు స్థానికులు వాపోతున్నారు. మురికి నీరు అలానే ఉండటం మూలంగా దోమల వృద్ధికి నిలయంగా మారుతోంది. దీంతో మురికిగుంట సమీపంలోని ఇళ్లలో నివసిస్తున్న పలువురు దుర్గంధంతో పాటు జ్వరాల బారిన పడుతున్నారు. కొందరు ఆర్థికంగా ఉన్న వారు జ్వరాలు రాగానే ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్లి మందులు తీసుకుంటుండగా మరికొందరు పేదలు ప్రభుత్వ ఆస్పత్రి మూతబడి ఉండడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామాల్లో క్లోరినేషన్ లాంటి కార్యక్రమాలు చేపట్టకపోగా కనీసం మురికి నీటిని కూడా తొలగించకపోడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## పేదలకు నూతనబట్టలు పంపిణీ

విశాలాంధ్ర-చిల్లకూరు: తిరుపతి జిల్లా, చిల్లకూరు మండలం చేడిమాల గ్రామంలో శనివారం రాజనేని రామానాయుడు ఛారిటబుల్ ట్రస్టు అధినేత రాజనేని శ్రీనివాసనాయుడు , ధర్మపత్ని శిరీషమ్మ చేతుల మీదుగా సమీప గ్రామాల లోని పేదలకు గత కొన్ని సంవత్సరాలుగా అందచేస్తున్న విదంగా మహిళలకు చీర జాకెట్, పురుషులకు లుంగీ టవల్సు అందచేసారు. ట్రస్టు అధ్యక్షులు రాజనేని పిచ్చయ్యనాయుడు మాట్లాడుతూ, ట్రస్టు సేవ కార్యక్రమాలను తన కుమారుడు శీనయ్య స్వంత నిధులతో చాలా సంవత్సరాల నుండి చేస్తున్నామని ప్రకటించారు. పేదలకు సేవ చేయడం తమ అద్రుష్టంగా బావిస్తూ ముందుకు పోతున్నామని తెలిపారు. ట్రస్టు కార్యదర్శి రామయ్య నాయుడు, సభ్యులు తదితరులుపాల్గొన్నారు.

## కలవకొండ దేవస్థానం క్యాలెండర్ ఆవిష్కరణ

**విశాలాంధ్ర-చిల్లకూరు:** కలవకొండ శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం క్యాలెండర్ దేవాలయం రూపకర్త, అభివృద్ధిప్రదాత యరటపల్లి జానకిరామిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులతో కలసి శనివారం ఆవిష్కరించారు.

## సెల్ ఫోన్ కౌంటర్ల వద్ద ధరల పట్టిక ఏర్పాటు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలోని సెల్ ఫోన్ కౌంటర్ల వద్ద ధరల పట్టిక ఏర్పాటు చేశారు. 'విశాలాంధ్ర' జాతీయ దినపత్రికలో ఈ నెల 11వ తేదీ గురువారం 'పరమేశ్వరా... ఇదేం దోపిడీ..?' శీర్షికన కథనం ప్రచురితమైన సంగతి తెలిసిందే. ఈ కథనంపై ముక్కంటి ఆలయ కార్యనిర్వహణాధికారి కేఎస్ రామారావు తీవ్రంగా స్పందించారు. సెల్ ఫోన్ కౌంటర్ల వద్ద భక్తులు నిలువు దోపిడీకి గురి కాకుండా ధరల పట్టిక ఏర్పాటు చేయాలని ఆలయ అధికారులను ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు ఆలయ అసిస్టెంటు కమిషనరు మల్లిఖార్జున ప్రసాద్ నేతృత్వంలో అన్ని సెల్ ఫోన్ కౌంటర్ల వద్ద ధరల పట్టిక ఏర్పాటు చేశారు. సెల్ ఫోన్ కౌంటర్ల వద్ద ధరల పట్టిక ఏర్పాటు చేయడానికి కృషి చేసిన విశాలాంధ్ర జాతీయ దిన పత్రికను ముక్కంటి భక్తులు, పలువురు అభినందించారు.

# లయన్స్ క్లబ్ తరఫున ఉచితంగా గొడుగులు

విశాలాంధ్ర -తిరుపతి : శనివారం తిరుపతి లయన్స్ క్లబ్బు అధ్యక్షులు బి.మునికృష్ణ నాయుడు ఆధ్వర్యంలో తిరుపతి నగరంలోని నేతాజీ వీధి, గాంధీ వీధి తదితర ప్రాంతాలలో చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ వీధి వ్యాపారమే జీవనాధారం గా కుటుంబాలను పోషించుకుంటున్న చిరు వ్యాపారులకు ఎండకు, వానకు రక్షణగా తమ వంతు బాధ్యతగా లయన్స్ క్లబ్ తరఫున ఉచితముగా గొడుగులు అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా మునికృష్ణ నాయుడు మాట్లాడుతూ లయన్స్ క్లబ్బు వ్యవస్థాపకులు లయన్ మెల్విన్ జోన్స్ పుట్టినరోజు సందర్భంగా ఈరోజు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది అన్నారు. లయన్స్ క్లబ్బు స్థాపించి దాదాపు 105 సంవత్సరాలు పైబడి సేవే లక్ష్యంగా పనిచేస్తూ ఎంతోమంది పేదలకు తన వంతు బాధ్యతగా ఉచితంగా సేవలందిస్తున్న సేవా సంస్థ లయన్స్ క్లబ్ అని తెలిపారు. అన్నదాన కార్యక్రమాలు, కంటి పరీక్షలు- చికిత్సలు ,డయాబెటిక్ పరీక్షలు, వృద్ధాశ్రమాలకు నిత్యవసర సరుకులు, ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు విద్యా సామాగ్రి ఇలా అనేక సేవా కార్యక్రమాలు లయన్స్ క్లబ్బు అందిస్తున్నదని తెలిపారు. ఒక్కరితో ప్రారంభమైన ఈ సేవా సంస్థ ఈనాడు దాదాపు 15 లక్షల మంది సభ్యులతో 200 దేశాలకు పైగా క్లబ్బులను ఏర్పాటు చేసి తన సేవా కార్యక్రమాలను అందించడం జరుగుతోందన్నారు.ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి ముబారక్ భాషా ట్రెజరర్ వినోద్ వెంకటాచలం తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 26 నుంచి ప్రజలకు తొండవాడలో మల్లం వారి ఉచిత వైద్యసేవలు

### ఉచిత కంటి ఆపరేషన్లు సద్వినియోగం చేసుకోండి : డాక్టర్ మోహన్ మల్లం పిలుపు

విశాలాంధ్ర -చంద్రగిరి : చెన్నై శంకర్ నేత్రాలయ వైద్య బృందం వారి సౌజన్యంతో ఈనెల 26 నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు ప్రజలకు ఉచిత కంటి శుక్లాల ఆపరేషన్లు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు డాక్టర్ మోహన్ మల్లం పిలుపునిచ్చారు.శనివారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైద్య నిపుణులుగా గత 40 సంవత్సరాలుగా కాలిఫోర్నియా (అమెరికా ) లో సేవలందిస్తున్న తాను, తమకు జన్మనిచ్చిన సొంత ఊరైన తొండవాడ గ్రామానికి అనేక సేవా కార్యక్రమాలతో చేయూత అందించడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో అవగాహన లేని గ్రామీణ ప్రజలకు కంటి చూపు మెరుగుపరచాలనే ఉద్దేశంతో ఈ ఉచిత కంటి శుక్లాల ఆపరేషన్లు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఆధునిక సౌకర్యాలతో ప్రత్యేక థియేటర్ సౌలభ్యం కలిగిన రెండు బస్సులతో ఆధునిక టెక్నాలజీ వినియోగంతో ఈ కంటి ఆపరేషన్లు తోపాటు , ఉచితంగా భోజన వసతి కల్పిస్తున్నామన్నారు. జనవరి 26 నుంచి ఫిబ్రవరి ఒకటో తారీకు వరకు ప్రతిరోజు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు తొండవాడ సచివాలయంలో సుమారు 15 లక్షల ఖర్చుతో ఈ ఆపరేషన్ల కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు.ఈ శిబిరానికి హాజరయ్యే వారికి ప్రాథమిక పరీక్షలు నిర్వహించి, అవసరమయ్యే వారికి శుక్లాల ఆపరేషన్లు చేసి, ఉచితంగా మందులిచ్చి పంపడం జరుగుతుందన్నారు. ఈ కంటి వైద్య శిబిరానికి విచ్చేసే రోగులకు మధ్యాహ్నం భోజన సదుపాయాలు ఏర్పాటు చేశామన్నారు. బిపి, షుగర్ వంటి వ్యాధులు ఉన్నవారు కంటి చికిత్సకు వచ్చేటప్పుడు వారు ఉపయోగించే మందులు మరియు ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని తెలిపారు. సుమారు 22 మంది వైద్య బృందం చే ఆధునిక పద్ధతిలో నిర్వహించే శస్త్ర చికిత్సలను ప్రజలందరూ సద్విని యోగం చేసుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు 9440077932, 98483158 లను సంప్రదించాలని తెలియజేశారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్లు ఎం శ్రీనివాసులురెడ్డి, సదాశివరెడ్డి పాల్గొన్నారు.

# లక్ష వైఎస్ఆర్ షాది తోపా పంపిణీ!

విశాలాంధ్ర - పుంగనూరు:-పట్టణంలోని 21వ వార్డులో గల చెంగారెడ్డి వీధిలో నివాసమున్న అమానుల్లా కుమార్తె వైయస్సార్ షాదీ తోపకు దరఖాస్తు చేసుకోగా షాదీతోప లక్ష రూపాయలు మంజూరు కావడంతో ఈ నగదును మున్సిపల్ చైర్మన్ హలీం భాష శనివారం రోజున అమానుల్లా కుమార్తెకు అందజేయడం జరిగింది ఈ సందర్భంగా చైర్మన్ హలీం భాష మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పేద ముస్లిం సోదరుల వివాహమునకు వైఎస్ఆర్ షాది తోఫా కింద రాష్ట్ర ప్రభుత్వం నగదు అందు చేయడం జరుగుతున్నది అన్నారు ప్రతి ముస్లిం సోదరుడు వారి వారి బిడ్డల వివాహములకు వైఎస్ఆర్ షాది తోపకు దరఖాస్తు చేసుకోవాలన్నారు మైనార్టీల సంక్షేమం కోసం పనిచేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మైనార్టీ సోదరులంతా అండగా నిలవాలని కోరారు ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి పండుగ అంటేనే తెలుగు సాంప్రదాయాలకు నిలువుటదాం

విశాలాంధ్ర -తిరుపతి : తెలుగుదనం ఉట్టిపడేలా భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగలను ఆనందోత్సాహాల మధ్య ఇంటిల్లిపాది జరుపుకోవాలని ఆకాంక్షించిన జిల్లా ఎస్పీ పి. పరమేశ్వర రెడ్డి ఐ.పీ.ఎస్.,ఇంటికి తాళం వేసి ఊర్లకు వెళ్లే ప్రజలు సేవలను సద్వినియోగం చేసుకోవాలి.జల్లికట్టు నిర్వహణకు ఎలాంటి అనుమతి లేదు.సాంప్రదాయం, ఆనవాయితీ ముసుగులో సమస్యలు సృష్టిస్తే చర్యలు తీసుకుంటాం.సంక్రాంతి పండుగను సాంప్రదాయంగా సుఖ సంతోషాలతో జరుపుకుందాం.చట్ట వ్యతిరేక కార్యకలాపాలైన జల్లికట్టు, కోడి పందాలు, జూదం మొదలగు వాటి జోలికి వెళ్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక.చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ప్రజలకు ఏమైనా సమాచారం తెలిస్తే వెంటనే 100 లేదా పోలీస్ వాట్సాప్ నెంబర్ 80999 99977 కు తెలియపరచాలి.జిల్లా వ్యాప్తంగా ఎక్కడా జల్లికట్టు, కోడి పందేలు జరుగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ గారు పోలీస్ యంత్రాంగానికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ ఇంటి ల్లిపాది సుఖ సంతోషాలతో ప్రశాంత వాతావరణంలో సంక్రాంతి పండుగను జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నాన న్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా వరుస సెలవులు ఉన్నందున, ప్రజలు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగులు ఇళ్లకు తాళం వేసి గ్రామాలకు వెళ్తుంటారు. ఇటువంటి సందర్భాలలో దొంగతనాలు ఎక్కువగా జరిగే ఆస్కారం ఉంది. కావున ప్రజలు తాళం వేసి ఊర్లకు వెళ్లేవారు తమ వివరాలు సంబంధిత పోలీసు స్టేషన్ లో తెలిపినచో మరియు పంపిన ఎడల, వారి ఇళ్ళల్లో వారి సమక్షంలో జిల్లా పోలీసు వారు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ప్రత్యేక నిఘా ఏర్పాటు చెయ్యడం జరుగుతుంది. కావున జిల్లా ప్రజలు మీా సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.అదే విధంగా బ్యాంకులు మరియు ఫైనాన్స్ కంపెనీలకు వరుస సెలవులు ఉన్నాయి కావున తాళం వేసి ఉంటారు. బ్యాంకులు, ఫైనాన్స్ కంపెనీలు మరియు బంగారు దుకాణాల రక్షణ కొరకు ప్రత్యేకమైన బీట్ లేదా పెట్రోలింగ్ ఏర్పాట్లు చేయడం ద్వారా గట్టి నిఘా ఏర్పరచి ఎలాంటి దొంగతనాలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలిపారు.సాంప్రదాయాలకు నిబంధనలు లేదు.. కానీ జల్లి కట్టు, కోళ్ల పందాలు ఆనవాయితీల పేరుతో మూగజీవులను హింసించడం నేరం గ్రామాలలో జల్లి కట్టు నిర్వహించడానికి ఎలాంటి అనుమతి లేదు. అనుకోని సంఘటనలు ఏదైనా జరిగితే జల్లికట్టు నిర్వాహకులే పూర్తి బాధ్యత వహించాలన్నారు.జల్లికట్టు నిర్వహించే గ్రామాలలో ఇప్పటికే కౌన్సెలింగ్ ఇవ్వడంతో తో పాటు నోటీసులు కూడా జారీ చేసి ఉన్నాం. ఆదేశాలను లెక్కచేయకుండా నిబంధనలను అతిక్రమించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాము ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ ల పరిధిలో జరిగే జల్లికట్టు గురించి కూడా ఆరా తీస్తున్నామన్నారు.సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సాంప్రదాయం, జల్లికట్టు ఉత్సవం అనే పేరుతో మూగజీవులను హింసించడం నేరం పశువులను నిలువరించే క్రమంలో వాటి కొమ్ములు తగిలి ప్రమాదం జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అలాగే పశువులు భయభ్రాంతులకు గురై జన సమూహం మీద దాడి చేసే ఆస్కారంతో పాటు తొక్కిసలాట జరిగే ప్రమాదం కూడా ఉందని ముఖ్యంగా నేడు అది ఒక ఆటవిడుపు గా కాకుండా వ్యాపార కేంద్రంగా మారే అవకాశంతో పాటు ప్రమాదం కూడా ఉంది సంతోషంగా ఆనందోత్సవాలతో జరుపుకోవాల్సిన పండుగను హింసాత్మకంగా మార్చ కుండా భావితరాలకు ఆదర్శంగా ఉండాలన్నారు.జల్లికట్టు సమయంలో అనుకొని ఘటనలు జరిగి ప్రజలు ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు కూడా అనేకంగా ఉన్నాయి. కావున ఉల్లాసంగా జరుపుకునే క్రీడను అపాయకరంగా మార్చకూడదు. ఎవరికైనా అపాయం జరిగితే లేదా ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని సహకరించిన పశువులు ఉన్న యజమానులకు అలాగే నిర్వాహకులపై చట్టపరమైన చర్యలను తీసుకుంటామ న్నారు.జిల్లా వ్యాప్తంగా జల్లికట్టు జరుగు గ్రామాలలో నోటీస్ లతో పాటు కౌన్సిలింగ్ కూడా నిర్వహించి భద్రతాపరమైన అన్ని చర్యలపై దృష్టి సారించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు.జిల్లాలో కోడి పందేలు కట్టడికి రెవిన్యూ, జంతు సంక్షేమ శాఖల సిబ్బంది, తదితర విభాగాలను సమన్వయ పరుచుకుంటూ పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. మండల స్థాయిలో తహసీల్దార్, సీ.ఐ/ఎస్.ఐ, జంతు సంక్షేమ బోర్డు సిబ్బంది, ప్రత్యేక బృందంగా ఏర్పడి గ్రామాల్లో నిఘా కొనసాగించాలని, ఈ విషయం పై ప్రజలలో అవగాహన కల్గించుటకు ఆటోలలో లౌడ్ స్పీకర్ ల ద్వారా ప్రచారం చేయవలెనని, సి.ఐ., ఎస్ ఐ లు గ్రామస్థాయిలో సర్పంచులు, గ్రామ పెద్దలతో సమావేశాలు నిర్వహించి కోడి పందేలు జరుగకుండా చేయాలన్నారు. సంబంధిత డిఎస్పీలు అప్రమత్తంగా ఉంటూ నిరంతర పర్యవేక్షణ పక్కాగా కొనసా గించాలన్నారు.జల్లికట్టు, కోడి పందేలు జరిగే వీలున్న ప్రాంతాల్లో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేయాలని, గతంలో ఈ కేసులకు సంబంధపడిన వారిని ముందస్తుగా బైండోవర్ చేయాలన్నారు. కోళ్లకు కత్తులు కట్టి పందేలు ఆడటం మూగ జీవాలను హింసించడమే అవుతుందని, సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కోడి పందేలు, తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడరాదన్నారు. కోడి పందేల నిర్వహణ వేదికలకు ఎవరైనా తోటలు, స్థలాలు ఇస్తే వారిపై కూడా చట్ట ప్రకారం కఠిన కేసులు నమోదు చేయాలని, ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు.కోడి పందేలు నిర్వహిస్తే ప్రివెన్షన్ ఆఫ్ క్రూయల్టీ టు అనిమల్ యాక్టు, ఎ.పి. గేమింగ్ యాక్టుల కింద కేసులు నమోదు చేయాలన్నారు. ప్రజలు అసాంఘిక కార్యక్రమాల జోలికెళ్లకుండా ఇంటిల్లిపాది సంక్రాంతి పండుగను సుఖ, సంతోషాలుతో జరుపుకోనేటట్లు చూడాలన్నారు.జిల్లాలో ఏ ప్రాంతంలోనైనా జల్లికట్టు, కోడి పందేలు జరుగుతున్నా.. జరిగే వీలున్నా.. వెంటనే ఆ సమాచారాన్ని- 100 లేదా జిల్లా పోలీసు వ్యాట్సాప్ నంబర్ 80999 99977 కు ఫోన్ లేదా సంక్షిప్త సందేశం రూపంలో జిల్లా పోలీసు వారికి చేరవేయవచ్చన్నారు. తమ సిబ్బంది వెంటనే చర్యలు తీసుకుంటారని, సమాచారం చేర వేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎస్పి పి.పరమేశ్వర రెడ్డి ఐపీఎస్ తెలిపారు.

# మండల కేంద్రంలో పండగ దీపాలు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ :- మండల కేంద్రంలో శనివారం బి ఎన్ కండ్రిగ పంచాయతీ కార్యదర్శి ఇందిరమ్మ, ఉప సర్పంచ్ కె ఎం రాజా లు గ్రామంలో విద్యుత్ లైట్లు మరమ్మతులకు గురి కావడంతో మరమ్మతులు చేపట్టి సంక్రాంతి పండుగ కళ ను సంతరించుకునే విధంగా పనులు చేపట్టారు, వీధులలో పారిశుధ్యం పనులు, ఉప గ్రామాల్లో తెగిన విద్యుత్ తీగలు సవరించారు,బజారు వీధి నుండి విద్యుత్తు లైట్లు సరిచేసి పండగ శోభను తీసుకొచ్చే విధంగా చర్యలు తీసుకున్నారు.వీధులలో బ్లీచింగ్ వేశారు, మురికి కాలువలో పారిశుధ్యం పనులు చేపట్టారు, గిరిజన కాలనీలో పండగ దీపాలు వెలిగించడం లాంటి చర్యలు చేపట్టారు ఈ పనులు విద్యుత్ లైన్ విద్యుత్ లైన్ మెన్ మునస్వామి, సాంబ, హరిత రాయబార కార్మికులు, సొంత నిధులతో పనులు చేపట్టారు.

# చంద్రగిరిలో బడి సుధాయాదవ్ విస్తృత పర్యట

### వైసీపీ, టీడీపీ నేతలతో సుదీర్ఘ మంతనాలు.

### దేశ, రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తుకు యువతే కీలకం

విశాలాంధ్ర - చంద్రగిరి: రాష్ట్ర ఒబిసి ఫోరం కన్వీనర్ బడి సుధాయాదవ్ శనివారం చంద్రగిరిలో పర్యటించారు. ఆత్మీయ కలయిక పేరుతో ఆయన చేపట్టిన కార్యక్రమం 4వ రోజుకు చేరుకుంది. శనివారం పనపాకం , కాశిపెంట్ల, ఎం. కొంగరవారిపల్లి, ముంగిళిపట్టు, ఐతేపల్లి గ్రామాల్లో అన్ని పార్టీల నేతలను బడి సుధాయాదవ్ కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సర క్యాలెండర్ ను, స్వీట్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ తెలుగుదేశం పార్టీ అవకాశం ఇస్తే 2024 అసెంబ్లీ ఎన్నికల బరిలోకి దిగుతానన్నారు. చంద్రగిరి, పాకాల, యర్రావారిపాళెం, చిన్నగొట్టికల్లు, తిరుపతి రూరల్, రామచంద్రాపురం మండలాల్లో మంచి పట్టు ఉందని ప్రతి గ్రామంలో సమస్యలు, వాటిని ఎదుర్కోగల సత్తా ఉందన్నారు. లక్షకు పైగా బీసీ ఓటర్లు నియోజకవర్గంలో ఉండటం కలిసొచ్చే అంశం అని చెప్పారు. వైసీపీ, టీడీపీ నేతలతో సుదీర్ఘ మంతనాలు.వైసీపీ, టీడీపీ ఇతర పార్టీల నేతలను పర్యటనలో భాగంగా కలుస్తున్నానని వారి నుంచి సానుకూల స్పందన లభిస్తోందని చెప్పారు. ముఖ్య నేతలతో కూడా సుధీర్ఘ మంతనాలు జరుపుతున్నట్లు ఆయన వివరించారు. నియోజకవర్గ ప్రజలకు మరింత దగ్గరయ్యేందుకు కృషి చేస్తున్నానని చెప్పారు. ప్రస్తుత రాజకీయాల్లో మార్పు అనివార్యమని, దేశ, రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తుకు యువతే కీలకమని తటస్థ వర్గాలు అంటున్నాయి. ప్రశ్నించే వారు లేక అభివృద్ధి కుంటుపడిందని సవాళ్ళను ఎదుర్కొని నిలబడగలిగే మీ లాంటి యువకులు పాత్ర రాజకీయాల్లో కీలకమని బడి సుధాయాదవ్ ను ఉద్దేశించి అన్నారు. మార్పు, పురోగతి, ఆవిష్కరణలను తీసుకురావడానికి సామర్థ్యం కలిగిన వ్యక్తి బడి సుధాయాదవ్ అని పేర్కొన్నారు.

## బద్వేల్ నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

### నియోజకవర్గ ఇంచార్జ్ రితీష్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-బద్వేల్ : బద్వేల్ నియోజకవర్గంలోని ఏడు మండలాల ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు శుభాకాంక్షలు. ప్రజలు సుఖ సంతోషాలతో సంక్రాంతి పండుగ జరుపుకోవాలని మొదటి రోజు భోగి పండుగ,రెండవ రోజు సంక్రాంతి, మూడవరోజు కనుమ పండుగను జరుపుకొని ప్రశాంత వాతావరణంలో కుటుంబీకులు అందరూ సుఖసంతోషాలతో పండుగ జరుపుకోవాలని బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ యువ నాయకుడు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ తనయుడు రితీష్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శనివారం వారు విశాలాంధ్ర విలేకరితో మాట్లాడుతూ ఈ సంవత్సరం పాడిపంటలు పశు అభివృద్ధి ఘనంగా జరగాలని వ్యవసాయం కళకళలాడాలని ఆకాంక్షిస్తూ ఆ భగవంతుని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## ప్రజలుపాడి పంటలతో సుఖ సంతోషాలతో జీవించాలి

విశాలాంధ్ర-అట్లూరు : మండల ప్రజలు పాడిపంటలతో సుఖ సంతోషాలతో జీవన ప్రయాణం చేయాలని అట్లూరు మండల ఎంపీపీ ఇంచార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య, ఎంపీపీ పొత్తపి రమాదేవి అన్నారు. శనివారం వారు విశాలాంధ్ర విలేకరితో మాట్లాడుతూ మండల ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు సంక్రాంతి భోగి కనుమ శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సంక్రాంతి పండుగకు కొత్త అల్లుళ్లు కొత్తకోడలతో ఇంటిల్లాదులు రంగురంగు ముగ్గులతో సుఖ సంతోషాలతో పాడిపంటలు పశువు అభివృద్ధి జరగాలని మరియు మండలం ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తద్వారా రైతులు అందరూ సుఖ సంతోషాలతో సుఖ జీవనం చేసుకొని ప్రశాంతం గా పండుగను జరుపుకోవాలని శ్రీ అవధూత అబ్బిరెడ్డిస్వామి నీ వేడుకున్నానన్నారు.

## అందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలి

విశాలాంధ్ర-పులివెందుల: ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కాంగ్రెస్ రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి తుపాకుల నూర్‌బాషా, జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రమేష్, పులివెందుల అసెంబ్లీ కమిటీ సభ్యుడు కేతిరెడ్డి తిరుపాల్‌రెడ్డి, సింహాద్రిపురం మండల నాయకుడు శివలు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలకు సంక్రాంతి అంటే మహా ఇష్టమన్నారు. ఏడాదిలో వచ్చే తొలి పండుగ సంక్రాంతిని ప్రజలు ఎంతో ఘనంగా జరుపుకుంటారని తెలిపారు. . ఈ నేపథ్యంలో ఈ ఏడాదిలో సకాలంలో వర్షాలు కురవాలని, సిరిసంపదలతో తులతూగాలని, ధాన్యరాసులతో కళకళలాడాలని రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు వారు వెల్లడించారు. రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ నాయకులు, యావన్మంది ప్రజానీకానికి వారు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## టీటీడీ బోర్డు మెంబర్‌ను కలిసిన యువనేతలు

విశాలాంధ్ర-చెన్నూరు : తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు డైరెక్టర్ ఆర్.వి.సుబ్బారెడ్డి (మాసీమబాబు)ను వైసీపీ స్టూడెంట్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మళ్ల సాయికుమార్‌రెడ్డి, అసిస్టెంట్ కోఆర్డినేటర్ సతీష్‌కుమార్‌లు శనివారం ఆర్‌వి సుబ్బారెడ్డి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

## సంక్రాంతి కోడిపందేలు పేకాట నిషేధం

విశాలాంధ్ర-అట్లూరు : తెలుగు ప్రజలందరూ అత్యంత సాంప్రదాయబద్ధంగా జరుపుకొనే సంక్రాంతి పండుగకు కోడి పందాలు, పేకాట వంటివి నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని అట్లూరు ఎస్సై కేసిరాజు ఒక ప్రకటనలో తెలిపారు. అత్యంత భక్తి శ్రద్ధలతో సంతోషాలతో మూడు రోజులు పాటు పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు. పండుగల సమయంలో కోడిపందాలు జూదాలకు ఒక్కరు సహ సించిన ఉపేక్షించేది లేదని చట్టప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని తెలియపరిచారు. పండుగలకు ఇతర ఊర్లకు వెళుతున్న వారు తమ ఇంటిలోని నగదు, బంగారం లాంటి విలువైన వస్తువులను జాగ్రత్తగా భద్రపరచుకోవాలని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మండల ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# అంగరంగ వైభవంగా మన ఊరు.. మన ఆట

## పలు మండలాలో జనసేన ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు-పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళలు

విశాలాంధ్ర -రాజంపేట: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు శనివారం రాజంపేట జనసేన పార్టీ ఆధ్వర్యంలో మన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మన ఊరు.. మన ఆట వీర మహిళల సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. నియోజకవర్గ కేంద్రంలోని పలు మండలాలలో అంగరంగవైభవంగా ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్యఅతిధులుగా రాజంపేట జనసేన పార్టీ సమన్వయ కర్త అతికారి దినేష్, రాజంపేట జనసేన పార్టీ నాయకులు అతికారి కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజంపేట పట్టణంలోని మన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోటీలలో పలువురు వీర మహిళలు వేసిన ముగ్గులను ఎంతోమందిని ఆకర్షించాయి.పలువురు మహిళలు విరివిగా పాల్గొని పోటా పోటీగా రంగవల్లలను వేయడం జరిగింది. అనంతరం రాజంపేట సమన్వయకర్త అతికారి దినేష్, పార్టీ నాయకులు అతికారి కృష్ణ మాట్లాడుతూ ఈ సంక్రాంతి ప్రతి కుటుంబంలో సంతోషాలను వెల్లివిరియాలన్నారు. ఇక వైసిపి పాలన ముగియడం తప్పదని, రానున్నది జనసేన, టిడిపి పాలన అని ఆయన అన్నారు. ఈ సంక్రాంతి వైసిపి వారికి చివరి పండగ అన్నారు. ఈ పాలనలో పేద, బడుగు, బలహీన వర్గాలు పండుగ అనే మాటను మరిచారన్నారు. నిత్యావసరు సరుకులను అన్ని పెనుభారంగా మారడం జరిగిందన్నారు. వీటన్నీటి చరమగీతం పాడే రోజులు దగ్గరలో ఉందన్నారు. అనంతరం గెలుపొందిన వీరమహిళలకు నగదు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా మొదటి బహుమతిగా మహిళకు 30 వేలు, రెండవ బహుమతి గెలుపొందిన వారికి 20 వేలు, మూడవ బహుమతి పొందిన వీర మహిళకు 10 వేల రూపాయలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజంపేట, నందలూరు మండలాలకు జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, వీర మహిళలు, పలువురు ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## విద్యనభ్యసించిన పాఠశాల అభివృద్ధికి చేయూత

విశాలాంధ్ర-గాలివీడు: మండలకేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మూడు దశాబ్దాల పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శనివారం ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించుకున్నారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వైస్ ఎంపీపీ మిట్టపల్లి యదుభూషన్ రెడ్డి మాట్లాడుతూ విద్యనభ్యసించిన పాఠశాలను, గురువులను మరువకుండా మధుర జ్ఞాపకాలను నెమరవేసుకునేలా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకోవడం మంచి సాంప్రదాయం అన్నారు.అనంతరం పూర్వపు ప్రధానోపాధ్యాయులు బి.రెడ్డన్న, ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు మోహిద్దీన్ మాట్లాడుతూ చిన్నప్పుడు చదివిన పాఠశాలను మరువకుండా పాఠశాల అభివృద్ధికి తోడ్పాటునందించి బిడి ఋణం తీర్చుకోవడం అభినందనీయ మన్నారు.అనంతరం గురువులు మల్లన్న,న రసింహారెడ్డిలను పూలమాలలు,దుశ్శాలువలతో సన్మానించారు.ఈసందర్భంగా ఒక్కొక్కరు మాట్లాడుతూ తమ కుటుంబ విశేషాలు, పరిచయాలు ఏస్థాయి నుంచి ఇప్పుడు ఏస్థాయిలో వున్నారు అనే విశేషాలు మిత్రులతో పంచుకున్నారు.చివరగా పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమ భాధ్యతలను విజయవంతంగా నిర్వహించిన పాఠశాల ఉపాధ్యాయుడు గౌస్ మొద్దీన్ ను పలువురు అభినందించారు.ఈకార్యక్రమనికి విచ్చేసిన అతిథులకు భోజన వసతిని వైకాపా నాయకులు వెంకటరమణ రెడ్డి,మల్లికార్జున ఏర్పాటు చేశారు.ఈకార్యక్రమంలో పలు వురు పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా పుత్తా లక్ష్మి రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర -వల్లూరు : టిడిపి యువ నాయకుడు పుత్తా లక్ష్మి రెడ్డి జన్మదిన వేడుకలు వల్లూరు గంగాయపల్లి వద్ద అక్షితల ఒబాయపల్లి క్రికెట్ ప్రీమియర్ లీగ్ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం పుత్త లక్ష్మిరెడ్డికి అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేశారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు లక్ష్మిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు లేబాక నాగేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపిటీసీ రామకృష్ణారెడ్డి, టిడిపి బూత్ ఇంచార్జ్ మామిళ్ల చెన్నారెడ్డి, దర్శ వెంకట సుబ్బారాయుడు, ఎల్లారెడ్డి, ఓబులేసు, సర్దార్ హుస్సేన్, క్రీడాకారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ చేయూత మహిళా మార్ట్ ప్రారంభం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : పోరుమామిళ్ల పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన వై.యస్.ఆర్ చేయూత మహిళ మార్టును ఎమ్మెల్సీ డిసి. గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధా, జిల్లా కలెక్టర్ విజయరామరాజు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మహిళా మార్ట్ మహిళలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ప్రభుత్వ సలహాదారులు నాగార్జున రెడ్డి, ఆర్డీవో ఆకుల వెంకటరమణ, బద్వేల్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రమణారెడ్డి, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, ఎమ్మార్వో, డైరెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా అధికారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ధర్మం, భక్తి మార్గాన నడవాలి

## జామియా నూరుల్లా ట్రస్ట్ అధినేత క్వారి అబ్దుల్ సుబాన్

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ప్రతి ఒక్కరు ధర్మం మార్గము, భక్తి మార్గములలో నడవాలని అప్పుడే మనం స్వర్గానికి అర్హులవుతామని జామియా నూరుల్లా ట్రస్ట్ అధినేత క్వారి అబ్దుల్ సుబాన్ అన్నారు. ఆయన ప్రతి రెండవ శనివారం పేద ప్రజలకు, ఇమామ్‌లకు, మౌజన్‌లకు ఆర్థికసాయం చేశారు. ఈ కార్యక్రమానికి సిద్దవటం, ఒంటిమిట్ట, నందలూరు మండలాల్లోని పేద మహిళలు, పేదలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దానధర్మాలు అలవాటుచేసుకోవాలని నీవు సంపాదించిన దాంట్లో కొంతవరకైనా దానం చేస్తే మనశ్శాంతి లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ అల్లా చెప్పిన సన్మార్గంలో నడవాలన్నారు. ఈ నెల 26, 27 తేదీలలో మలకాటపల్లె క్రాస్‌లో ఉన్న మదరసాలో ఇస్తిమా జరుగుతుందని ఈ ఇస్తిమాకు పెద్ద ఎత్తన కడప జిల్లా ముస్లిం సోదరులు హాజరవుతారని ఈ ఇస్తిమా వలన మనిషి మనుగడ ధర్మ మార్గంలో ఎలా పయనించాలనే సందేశం ఉంటుందని ప్రతి ముస్లిం సోదరుడు హాజరుకావాలని ఆయన ఇమామ్, మౌజన్‌లకు ఆదేశించారు. మండల చుట్టుపక్కల ప్రజలు కాకుండా కడప జిల్లా ప్రజలు రాయలసీమ ప్రజలు దాదాపు పదివేల మంది హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమాన్ని ముస్లిం సోదరులు విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి:శనివారం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని కుటుంబ సమేతంగా ఎంఎల్‌ఏ శ్రీకాంత్ రెడ్డి దర్శించుకున్నారు. స్వామి వారి కరుణా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, వర్షాలు సంవృద్ధిగా కురవాలని, రైతులు,ప్రజలు సుభిక్షంగా ఉండాలని శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు.

## దర్గా ధ్వజారోహణం కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టం

### ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి సయ్యద్ సలావుద్దీన్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరం రవీంద్రనగర్ లో 1860 వ సంవత్సరం నుండి వెలిసివున్న హజరత్ సయ్యద్ షా గౌస్ శర్మద్ ఖాద్రి చారిత్రాత్మక దర్గా ఉరుసుకు ముందు జరిగే ధ్వజారోహణం(నిషాన్) కార్యక్రమంలో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నానని కడప అసెంబ్లీ ఇండిపెండెంట్ అభ్యర్థి సంఘసేవకులు సయ్యద్ సలావుద్దీన్ ఆనందాన్ని వ్యక్తం చేశారు. శుక్రవారం రాత్రి దర్గా ధ్వజారోహణం లో పాల్గొని దరగస్వామి ఆశీర్వాదాలు పొందారు. అనంతరం ఆయన మాట్లాడుతు రవీంద్రనగర్ హుజ్రా మసీదు,దర్గా రెండు ఒకే కాలానికి చెందినవి అన్నారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటే మనసుకు ప్రశాంతత,శరీరానికి ఆరోగ్యం కలుగుతుందన్నారు. దర్గా పీఠాధిపతి సయ్యద్ షా ఇలియాస్ బాషా ఖాద్రి మాట్లాడుతు ఈ నెల 25 వ తేదీ గురువారం గుందోత్సవం తో ప్రారంభమయ్యే ఉరుసు ఉత్సవాలు 26 వ తేదీ శుక్రవారం రాత్రి అన్నదాన కార్యక్రమం తహలీల్ శనివారం ఫాతెహ కార్యక్రమంతో ముగిస్తాయన్నారు. హిందు ముస్లిం సోదరులు పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందాలన్నారు.అనంతరం కడప అసెంబ్లీ కి స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేయుచున్న సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అరిపుల్లా, హ్యూమన్ రైట్స్ షా మహమ్మద్, డెప్యూటీ సీఎం అల్లుడు షేక్ ఉమేర్, మాజీ కార్పొరేటర్ అల్తాఫ్,ఖాజా, ఆయూబ్ ఖాన్,ఖాన్ కా రిస్తా తారిక్ అలీ,దర్గా ప్రతినిధులు సునార్ కరీముల్లా, అలీం బాష,అక్బర్ బుఖారీ,పర్వేజ్, ఆర్గనైజర్ నాసిర్(బాబు భాయ్),కూల్ డ్రింక్ నాసిర్,నాయబ్ రసూల్, భక్తులు పాల్గొన్నారు.

## ముగిసిన పసుపులేటి బ్రహ్మయ్య స్మారక పోటీలు

### హ్యాండ్ బాల్ ఛాంపియన్ వెస్ట్ గోదావరి

విశాలాంధ్ర - రాజంపేట: ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి రాజంపేట మాజీ శాసనసభ్యులు స్వర్గీయ పసుపులేటి బ్రహ్మయ్య 68వజయంతి సందర్భంగా ఆయన కుమారులైన జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ చైర్మన్ పసుపులేటి వీర ప్రదీప్ కుమార్, ఆర్గనైజ్ సెక్రెటరీ వీర పవన్ కుమార్ లు పసుపులేటి ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాజంపేట మండలం తాళ్లపాక రోడ్డులోని శాన్వి ఇంటర్నేషనల్ పాఠశాల నందు 45వ రాష్ట్ర స్థాయి బాలికల అండర్ 19 హాండ్ బాల్ పోటీలో ఛాంపియన్గా వెస్ట్ గోదావరి నిలిచింది. అదేవిధంగా అదేవిధంగా విజయనగరం జట్టు ద్వితీయస్థానం,కర్నూలు జట్టు మూడో స్థానంలో నిలచికి కప్పులతో పాటు పథకాలను కైవసం చేసుకున్నాయి ఈ పోటీలకు రాష్ట్రంలోని 12జిల్లాలకు చెందిన క్రీడాకారులు హాజరయ్యారు. వీరందరికీ పసుపులేటి ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శాన్వి పాఠశాలలో భోజన రవాణా వసతి తో పాటుఅన్ని రకాల వసతులను కల్పించారు. క్రీడా దుస్తులను అందజేశారు. అనంతరం కోచ్ లు, మేనేజర్లు, రెఫరీస్ లు స్టేట్ సెక్రెటరీ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, రాష్ట్రఆర్గనైజ్ సెక్రెటరీ రామాంజనేయులు , టెక్నికల్ కమిటీ చైర్మన్ ఎస్ చంద్రశేఖర రావు, రిఫ్రిస్ బోర్డు చైర్మన్ ఎం. సురేష్ కుమార్ ల ఆధ్వర్యంలో క్రీడాకారులకు పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన క్రీడా కారులకు బ్రహ్మయ్య కుమారు ప్రదీప్ పవన్ గీతాంజలి విద్యాసంస్థల అధినేత ఎస్వీ రమణ డాక్టర్ సి సుధాకర్ చేతుల మీదుగా ఓవరాల్ ఛాంపియన్షిప్ కప్పును అందజేశారు .ఈ పోటీల్లో ఛాంపియన్గా నిలిచిన వెస్ట్ గోదావరి బీహార్ రాష్ట్రంలో ఈనెల 27 నుంచి 31వ తేదీ వరకు జాతీయస్థాయిలో నిర్వహించే పోటీల్లో పాల్గొంటారని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కొండూరు భరత్ కుమార్ రాజు, ప్రిన్సిపాల్ విజయనిర్మల, సిగ జయరాం, శ్రీనిధి, ప్రభాకర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## రామాపురం ఎస్ఐగా బిఎల్ ప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-రామాపురం: రామాపురం ఎస్ఐగా బిఎల్ ప్రసాద్ రెడ్డి శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈయన రాజంపేట టౌన్ ఎస్ఐగా పనిచేస్తూ బదిలీపై రామాపురం వచ్చాడు. రామాపురంలో ఎస్సైగా పనిచేస్తూ బదిలీపై వెళ్లిన కొండారెడ్డి చాపాడు మండలానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై ఎల్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ముందుగా రామాపురం మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విశ్వహిందూ పరిషత్ సభ్యులు మర్యాదపూర్వకంగా ఆయనకు శ్రీరాములు అక్షంతలు ఇస్తూ శాలవా కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి ప్రకండ అధ్యక్షులు అంజన్ రెడ్డి ఉపాధ్యక్షులు దామోదర్ నాయుడు గౌరవ అధ్యక్షులు ప్రసాద్ రెడ్డి అన్నమయ్య జిల్లా బజరంగ్దళ్ సహాయ సంయోజక వీరారెడ్డి మండల అధ్యక్షులు వెంకటనారాయణ రెడ్డి రాజేంద్ర వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ గెలుపుతో ఆర్టీపీపీ సమస్యలకు పరిష్కారం

## స్వార్థ ప్రయోజనాలే వైసీపీ నేతల లక్ష్యం-ప్రతి గడప తలుపు తట్టిన భూపేష్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని ఆర్టీపీపీలో శనివారం బాబు షూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాన్ని తెదేపా నియోజకవర్గ ఇన్ఛార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి నిర్వహించారు. నాయకులు ఆర్టీపీపీ చేరుకోగానే పరిశ్రమకు చెందిన యూనియన్ నాయకులు దుశ్శాలువలు, గజమాలలతో సత్కరించి టపాకులు కాల్చుతూ పూలవర్షం కురిపిస్తూ అపూర్వ స్వాగతం పలికారు. పలువురు మహిళలు హారతులతో తిలకం దిద్ది ఆశీర్వదించారు. భూపేష్ గ్రామంలోని ప్రతి గడప తలుపు తట్టి ఆప్యాయంగా పలుకరించారు. వయోవృద్ధులను ఏం అవ్వా బాగున్నావా..తాతా ఆరోగ్యం ఎలా ఉంది అంటూ యోగ క్షేమాలను విచారించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జరుగనున్న ఎన్నికల్లో టీడీపీని గెలిపించడం ద్వారా ఆర్టీపీపీ సమస్యలకు మార్గం సుగమం చేయాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం పార్టీ హయాంలోనే ఆర్టీపీపీ ఏర్పాటు జరిగిందని తద్వారా అనేక మందికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభించాయని గుర్తుచేశారు. 2019 ఎన్నికల ప్రచారంలో కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేస్తామని 70శాతం ఉద్యోగాలు స్థానికులకే అవకాశం కల్పిస్తామని వైసీపీ నేతలు మోసపూరిత హామీలు గుప్పించి విజయం సాధించారని గుర్తుకు తెచ్చారు. ఆర్టీపీపీని ప్రైవేటుపరం చేసే కక్షసాధింపు చర్యలకు ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. వైసీపీ నేతలు స్వార్థ ప్రయోజనాలకు అధిక ప్రాధాన్యతనిస్తూ కార్మికుల సంక్షేమాన్ని విస్మరించారని ఆగ్రహం వ్యక్తంచేశారు. తెలుగుదేశం పార్టీని గెలిపించి అభివృద్ధికి బాటలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, పర్యవేక్షకులు చదిపిరాళ్ల జయరామిరెడ్డి, బాధ్యులు మోహన్‌రెడ్డి, జనసేన మండల కోఆర్డినేటర్ జగదీష్, యూనియన్ నాయకులు మధుసూదన్‌రెడ్డి, వీరారెడ్డి, రమణయ్య, మనోహర్, సుధాకర్‌రెడ్డి, మల్లేష్‌తో పాటు నాయకులు శ్రీనివాసులు, జగదీశ్వర్‌రెడ్డి, రవిశేఖర్, పవన్‌కుమార్ రెడ్డి, రాంప్రసాద్, చంద్ర, కుమార్ రాజా, శివకుమార్, శివశంకర్‌రావు, సాంబశివారెడ్డి, నారాయణస్వామి, విజయశేఖర్‌రెడ్డి, బాబు, నరేందర్‌రెడ్డి, సంజీవరెడ్డి, ఓబులేసు, మల్లికార్జున, టీడీపీ, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండలంలోని గ్రామాలవారీగా ప్రజలు సంక్రాంతి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని, మద్యం సేవించి ఘర్షణలకు చోటు చేసుకున్న, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన కోడి పందాలు ఆడిన కఠిన చర్యలు తప్పవని, పోలీసుల యొక్క నిబంధనలు వ్యతిరేకించిన ఎంతటి వారిపైన అయిన చర్యలు తప్పవని ఎస్ఐ విద్యాసాగర్ పేర్కొన్నారు. సంక్రాంతి పండుగ పర్వదినాన్ని ప్రజలందరు సంతోషంగా జరుపుకొని చెడు ఆలోచనలకు దూరంగా ఉండాలని పోలీస్ నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలని, గ్రామాలలో పోలీస్ యొక్క నిఘా ఉంటుందని గ్రామాల్లో ప్రజల ద్వారా సమాచారం తెలుసుకోవడం జరుగుతుందని, పాత నేరస్థులపైన నిఘా పెట్టామని ఆయన పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు మైదుకూరు డీఎస్పీ వంశీధర్ గౌడ్, మైదుకూరు రూరల్ సీఐ శ్రీనాథ్‌రెడ్డి పర్యవేక్షణలో గ్రామాలపై నిఘా ఉంటుందని, ప్రతి ఒక్కరు నేటి నుంచి రెండు రోజుల పాటు ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు.

# కంది పంటకు మబ్బుల బెడద

విశాలాంధ్ర-తొండూరు: ఈ దపా కంది పంటకు మబ్బుల బెడద అధికమైంది. సుమారు పది రోజులుగా మబ్బులు వెంటాడడంతో దిగుబడి ఎక్కడ తగ్గిపోతుందోనని సాగు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీర్ఘకాలిక పంటగా కంది సాగు చేయడం రైతులకు పరిపాటి. ఈ క్రమంలో కొంతమంది రైతులు మిశ్రమ పంటగా మరికొంతమంది పూర్తిస్థాయిలో కంది వేశారు. పూత దశలో మబ్బులు మొదలయ్యాయి. దీంతో పూత మగ్గిపోవడం కనిపిస్తోంది. సంక్రాంతి పండుగకు కందులు ఇంటికి చేరాల్సి ఉంది. అయితే ప్రతి ఏటా సంక్రాంతి మబ్బులు కమ్ముకోవడం సహజమే. కానీ ఈ దపా ఎక్కువ రోజులు మబ్బులు వెంటాడాయి. దీంతో దిగుబడి కూడా సగానికి సగం తగ్గిపోయే అవకాశం ఉన్నట్లు రైతులు సూచనప్రాయంగా చెబుతున్నారు. ఇది ఇలా ఉండగా ఈ దపా సాగుచేసిన వేరుశనగ, పత్తి ప్రధాన పంటలు ప్రకృతి వైపరీత్యాల కారణంగా రైతులను తీవ్రంగా దెబ్బతీశాయి. ఇక ప్రధాన పంటగా సాగు చేసే బుడ్డ సెనగ పంటకు కూడా పకృతి వాతావరణం అనుకూలించలేదు. ఇక ధనియాల పంట కూడా దాదాపు కనుమరుగైంది. దీంతో కంది పైనే ఆశలు నింపుకున్నారు. మబ్బులు వెంటాడడంతో రైతులు ఆశలు ఆవిరయ్యాయి. ఇలాంటి విపత్కర స్థితిలో కంది రైతులను ప్రభుత్వమే ఆదుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది. ఆ దిశగా ప్రజా ప్రతినిధులు, అధికార పార్టీ నాయకులు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు, అధికారులు చొరవ చూపాలని రైతులు కోరుతున్నారు.

## ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర- రామాపురం: రామాపురం మండలం కసిరెడ్డి గారి పల్లె పంచాయతీ కొత్త రోడ్డు నారాయణ పురానికి చెందిన టి నాగేశ్వర్ ఇటీవల కంకర మిషన్ లో పనిచేస్తూ ఉండగా జెసిబి సామాన్లు అతని నడుము పై పడడంతో పూర్తిగా అనారోగ్యానికి గురి ఇంటి వద్దనే విశ్రాంతి తీసుకుంటూ ఉండగా. ఆ విషయాన్ని తెలుసుకున్న ఆ గ్రామానికి శ్రీమన్నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రేఖం నారాయణ ఆయన కుమార్తె ఆ గ్రామం ఎంపీటీసీ రేఖం తులసి. రేఖం మనోజ్ కుమార్. సంక్రాంతి పండగ దృశ్య నిత్యవసర సరుకులు బియ్యము తో పాటు నగదును ఆయనకు శనివారం కుటుంబ సభ్యులకు అందించారు.

## నగదు పట్టివేత

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పోరుమామిళ్ల సీఐ ఎస్.చిరంజీవి ఆదేశాల మేరకు పోరుమామిళ్ల ఎస్ఐ వి.మల్లికార్జునరెడ్డి చెక్‌పోస్టు సిబ్బందితో కలిసి గత అర్ధరాత్రి తనిఖీలు నిర్వహించారు. కాగా మదనపల్లి నుండి మార్కాపురం వెళుతున్న ఏపీ39 జీఎన్ 9966 నెంబరు గల కారును ఆపి ఆ కారును తనిఖీ చేయడం జరిగింది. అందులో మార్కాపురంకు చెందిన చిరంజీవి అనే వ్యక్తి ఎలాంటి బిల్లులు లేకుండా రూ.6లక్షల నగదును కలిగి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆ నగదును స్వాధీన పరచుకొని కారును సీజ్‌చేసి ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ వారికి అప్పగించినట్లు స్థానిక పోలీసులు తెలియజేశారు.

## అన్నదాన పథకానికి విరాళం

విశాలాంధ్ర-పులివెందుల: చక్రాయపేట మండలం మారెళ్లమడక పంచాయతీ పరిధిలో వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన గండిక్షేత్రంలో శనివారం శాశ్వత నిత్య అన్నదాన పథకానికి పులివెందులకు చెందిన మిట్టా ఈశ్వరమ్మ, నారాయణశ్రేష్టి దంతపుల కుమారుడు మల్లికార్జున జ్ఞాపకార్థం రూ. 1,00,116లు విరాళమిచ్చినట్లు ఈవో ముకుందరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, నారాయణ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

TalentSprint announces the launch of the 6th cohort of its Women Engineers Program, supported by Google

# గూగుల్ సపోర్ట్ తో టాలెంట్ స్ప్రింట్ మహిళా ఇంజనీర్స్ ప్రోగ్రామ్ ప్రారంభం

**విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :** గ్లోబల్ ఎడ్‌టెక్ కంపెనీ, ట్రాన్స్‌ఫర్మేషనల్ డీప్‌టెక్ ప్రోగ్రామ్‌లను అందించడంలో మార్కెట్ లీడర్ టాలెంట్ స్ప్రింట్ మహిళా ఇంజనీర్స్ (డబ్ల్యుఈ) ప్రోగ్రామ్‌లోని ఆరో ఎడిషన్ ను ప్రారంభించింది. మహిళా ఇంజనీరింగ్ విద్యార్థులకు 200 సీట్లను అందుబాటులోకి తీసుకొచ్చిందని గూగుల్ వీపీ జీఎం శివ వెంకటరామన్ ఓ ప్రకటనలో తెలిపారు.ఈ కెరీర్ ప్రోగ్రామ్ లో చేరే విద్యార్థులకు వంద శాతం స్కాలర్‌షిప్ తో పాటుగా స్కాలర్‌షిప్ సదుపాయం ఉందన్నారు. ఈ ప్రోగ్రామ్ కి ఎంపికైన విద్యార్థులు గూగుల్ ఇంజనీర్లతో మెంటార్‌షిప్ ప్రోగ్రామ్‌లు, నెట్‌వర్కింగ్ ఈవెంట్‌లకు యాక్సెస్ పొందుతారని మహిళా ఇంజనీర్లు తమ భవిష్యత్ సాంకేతిక ఉపాధి రంగాలకు బలమైన పునాదిని నిర్మించుకోవచ్చన్నారు.ఈ కార్యక్రమం ద్వారా సాంకేతిక పరిజ్ఞానాన్ని అన్ని కోణాలలో మహిళలను శక్తివంతం చేయడమే లక్ష్యంగా సాగుతుందన్నారు.డబ్ల్యుఈ ప్రోగ్రామ్ అనేది అత్యంత ప్రభావవంతమైన, టెక్ కెరీర్‌లను ఆశించే యువతులకు అవకాశాన్ని కల్పించడమన్నారు.టాలెంట్ స్ప్రింట్ ఫర్ ఉమెన్ ఇంజనీర్స్ ప్రోగ్రామ్ ద్వారా లింగ అంతరాన్ని తగ్గిస్తూ ఎన్నో అనుభవాలును నేర్పుతుందన్నారు.ఈ సందర్భంగా టాలెంట్ స్ప్రింట్ వ్యవస్థాపక సీఈవో, ఎండీ డాక్టర్ శాంతను పాల్ మాట్లాడుతూ టాలెంట్ స్ప్రింట్‌లో ఔత్సాహిక మహిళా ఇంజనీర్లకు అవసరమైన వనరులు, అవకాశాలను కల్పించి, గత ఐదు కోహోర్ట్‌లలో లక్ష కంటే ఎక్కువ దరఖాస్తుదారుల్లో 950 మంది విద్యార్థులను తీసుకున్నామన్నారు. ఈ విద్యార్థులు గ్లోబల్ హ్యాకథాన్‌లలో కూడా పాల్గొన్నారని, అగ్రశ్రేణి సాంకేతిక సంస్థలలో ఇంటర్న్‌షిప్‌లు, అగ్ర విశ్వవిద్యాలయాలలో మాస్టర్స్ ప్రోగ్రామ్‌లను అభ్యసించారన్నారు.
దరఖాస్తు చివరి తేదీ జనవరి18 అన్నారు.మరిన్ని వివరాల కోసం 9963980259, 9959154371 నంబర్లను సంప్రదించాలని కోరారు.

# పతంగుల ద్వారా ఓటు హక్కుపై అవగాహన

**విశాలాంధ్ర- చిత్తూరు :** నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఓటు హక్కుపై వినూత్న రీతిలో అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. సంక్రాంతి పురస్కరించుకొని ఓట్ ఇస్ రైట్.. ఓట్ ఫర్ ష్యూర్.. ఓటు వజ్రాయుధం.. అంటూ రాసిన నినాదాలతో కూడిన పతంగులను ఎగురవేస్తూ ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ -2024 కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్ షన్మోహన్ ఆదేశాల మేరకు.నగర కమిషనర్, ఏఆఆర్వో అరుణ మార్గనిర్దేశంలో నగరపాలక అధికారులు శనివారం చిత్తూరు మెసానికల్ మైదానంలో యువత, విద్యార్థులతో కలిసి గాలిపటాలను ఎగరవేశారు. ఓటు హక్కు విలువను తెలియజేసేలా నినాదాలను రాసిన గాలిపటాలను యువత, విద్యార్థుల చేత ఎగురవేయించారు. ఈ సందర్భంగా సహాయ కమిషనర్ గోవర్ధన్ మాట్లాడుతూ... సాధారణ ఎన్నికలకు సంబంధించి స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా.. ఓటు హక్కు ఆవశ్యకతపై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు చిన్నయ్య, లోకనాథం, నరసింహం, వార్డు పారిశుద్ధ్య పర్యావరణ కార్యదర్శులు, మేస్త్రీలు పాల్గొన్నారు.

# కర్ణాటక మద్యం స్వాధీనం ఒకరు అరెస్టు

**విశాలాంధ్ర -చిత్తూరు:** జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలోని అశోక్ పురంలో అక్రమంగా కర్ణాటక మద్యాన్ని విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి 40 లక్షల విలువచేసే కర్ణాటక మద్యంతో పాటు ఒక కారును సీజ్ చేసినట్లు చిత్తూరు ఒకటవ పట్టణ సిఐ విశ్వనాథరెడ్డి తెలిపారు. అశోక్ పురంలో కర్ణాటక మద్యాన్ని అమ్ముతున్నట్లు సమాచారం రావడంతో దాడులు నిర్వహించడం జరిగిందని, ఇందులో చిత్తూరు గూలింగ్స్ పేట కు చెందిన లోకేష్ అనే వ్యక్తిని అరెస్ట్ చేసి అతని వద్ద ఉన్న కర్ణాటక మద్యంతోపాటు ఒక కారును సీజ్ చేసినట్లు సిఐ తెలిపారు.

# మండలంలో జల్లికట్టు నిషేధం:సిఐ

విశాలాంధ్ర – వి. కోట..సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించే ఎద్దులు పందేలు జల్లికట్టు ను నిషేధించినట్లు స్థానిక అర్బన్ సిఐ లింగప్ప అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జల్లికట్టు, కోడిపందాలకు జిల్లా ల్లాలో ఎక్కడా అనుమతి లేదని ఎవరైనా చట్ట వ్యతిరేకంగా నిర్వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. అలాగే పండుగ సందర్భంగా వరుస సెలవులు ఉండటంతో ఉద్యోగులు ఇళ్లకు తాళాలు వేసి సొంతూళ్లకు వెళుతుంటారని ఇలాంటి సమయాల్లో దొంగతనాలకు అవకాశాలు ఉంటాయని పేర్కొన్న ఆయన అలాంటి వారు ముందస్తుగా ఎల్. హెచ్. ఎం. ఎస్. యాప్ ద్వారా వాచ్ రిక్వెస్ట్ పంపితే తమ ఇళ్లకు పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇదే సందర్భంగా వి. కోట అర్బన్ పోలీసు స్టేషన్ పరిధిలోని ప్రజలకు సిఐ లింగప్ప భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుదనాన్ని లోకమంతా చాటుతూ.. మన సంప్రదాయాన్ని విశ్వమంతా తెలుపుతూ మీ ఇంటిల్లిపాది అందరూ నిత్యం సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ వీకోట మండలం ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు -తెలుపుతూ వి కోట సిఐ లింగప్పవి.కోట మండలంలో ఎక్కడా జల్లికట్టు, కోడి పందేలు జరుగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ గారు ఆదేశాలు జారీ చేశారు. మండలం లో జల్లికట్టు, కోడి పందేల నిర్వహించడం నిషేధమని పేర్కొంటూ ఈ సందర్భంగా సిఐ లింగప్ప మాట్లాడుతూ జల్లికట్టు కోడి పందేలు ఎక్కడైనా నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని దీనికి తోడుగా కట్టడికి రెవిన్యూ, జంతు సంక్షేమ సిబ్బంది, తదితర విభాగాలతో కలిసి పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు. మండల స్థాయిలో తహశీల్దార్, ప్రత్యేక బృందంగా ఏర్పడి గ్రామాల్లో నిఘా కొనసాగించాలని, ఈ విషయం పై ప్రజలలో అవగాహన కల్పించుటకు గ్రామాల్లో వాలంటీర్ల ద్వారా మరియు అధికారుల ద్వారా కృష చేస్తామని తెలిపారు...
అదేవిధంగా సంక్రాంతి పండగ సందర్భంగా వరుస సెలవులు ఉన్నవి, అందువలన ప్రజలు ముఖ్యముగా టీచర్లు మరియు ప్రభుత్వ ఉద్యోగులు ఇళ్లకు తాళంవేసి గ్రామాలకు వెళుతుంటారు. ఇటువంటి సందర్భాలలో దొంగతనాలు ఎక్కువగా జరిగే ఆస్కారం ఉంది. అదేవిధముగా బ్యాంకులు మరియు ఫైనాన్స్ కంపెనీలు వరుస సెలవులు కావున తాళం వేసి ఉంటారు. కావున ప్రజలు తాళం వేసి ఊర్లకు వెళ్ళు వారు తమ వివరాలు సంబంధిత పోలీసు స్టేషన్ లో తెలిపినచో మరియు తీవనబవర్ పంపిన వారి ఇళ్ళలో కెమరాలు ఏర్పాటు చేసి ప్రత్యేక నిఘా ఏర్పటు చెయ్యడం జరుగుతుంది. బ్యాంకులు, ఫైనాన్స్ కంపెనీలు మరియు బంగారు దుకాణాల రక్షణ కొరకు ప్రత్యేకమైన బీట్ లేదా పాట్రోల్ ఏర్పాట్లు చేయడం ద్వారా గట్టి నిఘా ఏర్పరచి వాటిలో దొంగతనాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని సిఐ లింగప్పా తెలిపారు.

# సంక్షేమ రాష్ట్రాన్ని సంక్షోభ రాష్ట్రంగా చేసిన జగన్

**మాజీ మంత్రి అమర్**

**లవిశాలాంధ్ర - పలమనేరు :** సంక్షేమంతో పాటు అభివృద్ధి దిశగా పరిగెడుతున్న రాష్ట్రాన్ని సంక్షోభంలోకి ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరు మండలంలోని టీ. ఒడ్డురు పంచాయితీ పరిధిలో శనివారం ఆయన ఇంటింటికి తెలుగుదేశం, బాబు షూరిటీ భవిష్యత్తుకు కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. ఈ సందర్భంగా టీ.వడ్డూరు పంచాయితీ కేంద్రంలో పార్టీ జెండా ఆవిష్కరణ అనంతరం ఆయన ప్రసంగించారు. పన్నుల బాదుడుతో రాష్ట్ర ప్రజల రక్తాన్ని పీల్చుతూ కూడా మిమ్మల్ని ఉద్ధరిస్తున్న అని చెప్పుకునే మాయగాడు జగన్ అని అన్నారు. పండుగ కానుక కట్, అన్నా క్యాంటీన్ కట్, పెళ్లికానుక,చంద్రన్న బీమా, రైతు సబ్సిడీలు,దళిత, బీసీ పథకాలు లాంటి వందకు పైగా సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేశారన్నారు. జగన్ పాలనలో ప్రధాన బాధితులు యువతేనన్నారు. ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ అని నిరుద్యోగులో రాష్ట్రాన్ని టాప్ లో నిలిపారని ఎద్దేవా చేశారు. మద్యపాన నిషేధమని మహిళలను నమ్మించి నిషేధం చేయకపోగా ఏకంగా సొంత బ్రాండ్స్ ని పెట్టి ప్రజ ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని విమర్శించారు. ఒకరి వల్ల ఒక రాష్ట్రం, ఒక తరం, కోట్ల మంది ప్రజలు ఇంతకు నష్టపోయిన సందర్భం దేశంలో మరెక్కడా లేదని ప్రజా వేదిక కూల్చివేతతో పాలన మొదలుపెట్టి రాష్ట్రాన్ని అన్ని విధాల కూల్చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మనందరి భవిష్యత్తు బాగుండాలంటే అది బాబు తోనే సాధ్యమని వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు రెడ్డి, గణేష్,స్వతంత్ర బాబు, జగదీష్ నాయుడు, రామూర్తి నాయుడు, సెల్వరాజ్,కుమార్, రవీంద్ర రెడ్డి, జగపతి మరియు జనసేన నాయకులు దిలీప్,నాగరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ఫార్మర్ల దొంగలు అరెస్ట్

**కాపర్ వైర్ స్వాధీనం**

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లాలో పలుచోట్ల ట్రాన్స్ఫార్మర్లను పగలగొట్టి అందులో ఉన్న కాపర్ వైరును విక్రయిస్తున్న ముఠాను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి సుమారు ఎనిమిది లక్షలు విలువచేసే కాపర్ వైర్ ను స్వాధీనం చేసుకున్నట్లు చిత్తూరు తాలూకా సిఐ గంగిరెడ్డి తెలిపారు. ఇటీవల చిత్తూరు పరిసర ప్రాంతాల్లో ట్రాన్స్ఫార్మర్లను పగలగొట్టి అందులో ఉన్న కాపర్ వైర్ ను చోరీ చేస్తున్నట్టు పలు ఫిర్యాదు లుఅందాయని తెలిపారు. దీంతో ఈ ముఠా చిత్తూరు రూరల్ మండలం ఎన్ ఆర్ పేట వద్ద ఉన్నట్లు సమాచారం రావడంతో శనివారం దాడి చేసి ఈ ముఠాను అరెస్ట్ చేసినట్టు పేర్కొన్నారు. ఇందులో చిత్తూరు జిల్లా పాలసముద్రం చెందిన దినేష్ ,ఆదిత్య, ప్రవీణ్ కుమార్, అలీ అబ్బాస్, లను, తమిళనాడు చెందిన శివలింగం, ఏలుమలై లను అరెస్ట్ చేసి కాపర్ వైర్ తో పాటు మూడు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు.

# కోటి సంతకాల సేకరణతో జగనన్నకు చెబుదాం

**విశాలాంధ్ర - కార్వేటినగరం :** కార్వేటినగరం మండల కార్యాలయ ఆవరణలో 33 వ రోజు కొనసాగుతున్న అంగనవాడీల నిరవధిక సమ్మెలో కోటి సంతకాల సేకరణతో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వాడ గంగరాజు మాట్లాడుతూ ప్రభుత్వం చర్చలకు పిలిపించి సంబంధిత మంత్రులు మాట్లాడకుండా మా డిమాండ్లను గుర్తించని వారితో డబ్బు ఉన్నా జీతాలు పెంచలేమని చెప్పడం దారుణమని అందుకే జగనన్నకు చెబుదాం కోటి సంతకాల సేకరణతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి తెలియజేయాలని అంగన్వాడి ఉద్యోగుల న్యాయమైన కోరికలతో కొనసాగిస్తున్న సమ్మె గా భావించిన వారు అంగన్వాడీలకు మద్దతుగా సంతకాలు చేయవచ్చునని తెలిపి సంతకాలు సేకరించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మమత, రాణి, మంజుల, భాను, వల్లి , ఉమా, లక్ష్మీనరసమ్మ మరియు అంగన్వాడి ఉద్యోగులు పాల్గొన్నారు.

## తాగు నీటి పథకాన్ని ప్రారంభించిన మంత్రి ఆర్.కె.రోజా

### మూడుదశాబ్దాల సమస్యకు యుద్ధప్రతిపదికన పరిష్కారం! మంత్రి రోజమ్మ కృషికి సర్వత్రా హర్షం!!

**విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ :** నగిరి నియోజకవర్గం రాష్ట్ర పర్యాటక, సంస్కృతిక వ్యవహారాల, యువజన సర్వీసుల మరియు క్రీడా శాఖ మంత్రి ఆర్.కె.రోజా నగరి రూరల్ మండలం గుండ్రాజుకుప్పం సచివాలయం పరిధిలోని గుండ్రాజు కుప్పం ఆది ఆంధ్రవాడలో నిర్మించిన త్రాగునీటి పథకాన్ని శనివారం ప్రారంభించారు. గుండ్రాజు కుప్పం ఆది ఆంధ్రవాడలో గత మూడు దశాబ్దాలుగా (30 సంవత్సరాలుగా) అపరిష్కృతంగా దాదాపుగా 75 కుటుంబాలకు వున్న త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం జల జీవన్ మిషన్ నిధుల ద్వారారూ.6.00 లక్షల రూపాయలతో త్రాగు నీటి మోటర్, పైప్ లైన్ ను మంత్రి మంజూరు చేయించారు. ఇప్పటివరకు ఎంతో మంది ప్రజాప్రతినిధులు ఎన్నికైనప్పటికి గుండ్రాజు కుప్పం ఆది ఆంధ్రవాడలో కనీసం త్రాగు నీటిని కూడా అందించక పోవడంతో ప్రజలు మంత్రి ఆర్.కె రోజా మోరపెట్టుకున్నారు.దీనిపై స్పందించిన మంత్రి రోజా యుద్ధ ప్రతిపదికన నిధులు మంజూరు చేయించి త్రాగు నీటిని శనివారం ప్రజలకు అందించారు. తాగునీటి మోటార్, పైప్ లైన్ లను స్విచ్ ఆన్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రి గుండ్రాజు కుప్పం ఆది ఆంధ్రవాడలో ప్రజలు ఘన స్వాగతం పలికారు తమకు మంచి నీరు అందించిన మంత్రి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరి రూరల్ మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 15న అయ్యప్ప మకర జ్యోతి దర్శనం



**విశాలాంధ్ర -సదుం:** సదుం మండలం యర్రాతివారిపల్లె అయ్యప్ప స్వామి ఆలయంలో ఈనెల 15న మకర జ్యోతి దర్శనం ఏర్పాట్లు చేస్తున్నట్లు జడ్పీ మాజీ వైస్ చైర్మన్ పెద్దిరెడ్డి తెలిపారు. మకర జ్యోతి దర్శనాన్ని పురస్కరించుకొని ఆలయాన్ని వివిధ రకాల విద్యుత్ దీపాల అలంకరణ,ఆలయం చుట్టుపక్కల ప్రాంతాలు పలు రకాలైన పూలమాలలు మకర తోరణాలతో అలంకరించారు. సంక్రాంతి పండుగ దగ్గరికి రావడంతో ఇప్పటికే చాలామంది అయ్యప్ప స్వాములు ఇరుముడులు చెల్లిస్తూ స్వామిని దర్శించి మొక్కులు చెల్లిస్తున్నారు. ఆలయంలో భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు అన్నదానం జరుగుతోంది. మకర జ్యోతి దర్శనాన్ని పురస్కరించుకొని ఆర్టీసీ డిపో వారు బస్సులను ఈ మార్గంలో నడుపుతున్నారు.

## బడుగు బలహీన వర్గాల గొంతుక

## విశాలాంధ్ర :బి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి.

**విశాలాంధ్ర-నాయుడుపేట :** విశాలాంధ్ర జాతీయ దినపత్రిక సూళ్లూరుపేట నియోజకవర్గ నూతన క్యాలెండర్ ను,నెల్లూరు రూరల్ నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీధర్ రెడ్డి నెల్లూరు పట్టణంలో ఆయన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, విశాలాంధ్ర దినపత్రిక బడుగు బలహీన వర్గాల గొంతుక అని అన్నారు. తాము పదో తరగతి పరీక్షా ఫలితాలు విశాలాంధ్ర దినపత్రికలో ఆరోజుల్లో చూసుకునే వాళ్ళమని, గత స్మృతులను నెమరు వేసుకున్నారు. 70సంవత్సరాల పాటు వామపక్ష భావజాలం తో కూడిన పత్రికను ప్రజలకు మంచి చేయాలన్న లక్ష్యంతో నడిపిస్తున్నారని తెలిపారు. విలువలతో కూడిన విశాలాంధ్ర దినపత్రికను పాఠకులు ఆదరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈకార్యక్రమంలో ఆయన సోదరుడు గిరిరెడ్డి, నెల్లూరు రూరల్ నియోజకవర్గం తెలుగుయువత నేత వేలూరు కళ్యాణ్ రెడ్డి, దువ్వూరు శేఖర్ రెడ్డి, పోతల శ్రీనివాసులురెడ్డి,భాస్కర్ రెడ్డి,మదన్మోహన్ నెల్లూరు కార్పొరేషన్ కార్పొరేటర్లు,విశాలాంధ్ర దినపత్రిక సూళ్లూరుపేట నియోజకవర్గ పత్రికేయులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపునకు సహకరించండి

**విశాలాంధ్ర - కార్వేటినగరం:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కార్యకర్తలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు సైనికుల్లా పని చేయాలని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఎంపీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ఆశయాల సాధన కోసం కార్యకర్తలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు సైనికుడిలా పోరాటం చేసి పార్టీకి విజయాన్ని చేకూర్చాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో 2019 నుంచి జగనన్న అందించిన ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు గుర్తు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అలాగే జగనన్న ప్రభుత్వ పథకాలను అర్హులకు ఇంటి వద్దకే చేరవేయడానికి ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన వలంటీర్ వ్యవస్థ కూడా గొప్ప భవిష్యత్తు అందించిన రాష్ట్ర ప్రభుత్వాన్ని గెలిపించుకునేందుకు అహర్నిశలు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని సామాజిక వర్గాల్లోని పేదలకు ఆర్థిక సహాయాన్ని అందించిన జగనన్న ప్రభుత్వం రుణాన్ని తీర్చుకోవడానికి మహిళలు ముందుకు రావాలని కోరారు. టీడీపీ గతంలో చేసి మోసపూరిత వాగ్దానాలను ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. క్యాలెండర్ వారిగా ప్రభుత్వ పథకాలను అందిస్తున్న జగనన్నకు మరోసారి అవకాశం కల్పించాలని, ఓటమి భయంతో టీడీపీ ఎన్నికల్లో ఓట్ల కోసం ఒక్కరోజు ఇచ్చే నోటు కన్నా ప్రతి నెల జగనన్న అందించే

సంక్షేమ పథకాలే మిన్న అని గుర్తించుకోవాల్సిన అవసరం ఉందని, ఓటును అమ్ముకోకండని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ధనంజయవర్మ, ఉప సర్పంచ్ శేషాద్రి,జిల్లా కార్యదర్శి గోపినాథ్, జేసీఎస్ పురందర్,ధనశేఖర్ వర్మ, అమీద్,మునిక్రిష్ణ, ధన్రాజ్,మురగయ్య పలువురు పాల్గొన్నారు.

## చంద్రబాబు సభను విజయవంతం చేద్దాం

### తెదేపా శ్రేణులకు కిషోర్ పిలుపు

**విశాలాంధ్ర.-వాల్మీకిపురం :**ఈనెల 24న పీలేరులో నిర్వహించు బహిరంగ సభకు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు రానున్నారని అధిక సంఖ్యలో తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ బాధ్యుడు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం చింతపర్తి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నిర్వహించిన తెదేపా కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేట పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాలు కలిపి పీలేరులో సభ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ హాజరవుతారని తెలిపారు. ప్రతి గ్రామం నుంచి తెదేపా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సభ విజయవంతం చేయాలని ఆయన అన్నారు. మండలంలోని ప్రతి గ్రామ బూత్ స్థాయి కమిటీ నాయకులను పిలిచి ప్రత్యేకంగా మాట్లాడి కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు చేయాల్సిన పలు అంశాల పట్ల చేశారు. ద్విచక్ర వాహనాలు అధిక సంఖ్యలో రావాలని యువ కార్యకర్తలను కోరారు. మండల జనసేన నాయకులు కార్యకర్తలతో కిషోర్ కుమార్ రెడ్డి ప్రత్యేకంగా మాట్లాడడం జరిగింది. ప్రత్యేక ఆకర్షణ జనసేన దేనిని ఉత్సాహభరితంగా కార్యక్రమం విజయవంతం చేయాలని వారితో ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కంభం నిరంజన్ రెడ్డి మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి జిల్లా తెలుగుదేశం పార్టీ బీసీ ఎస్సీ మైనార్టీ నాయకులు వల్లిగట్ల వెంకటరమణ ముని వెంకటరమణ, చింతపర్తి తెదేపా నాయకులు శేషాద్రి రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ముక్కసం రామకృష్ణ, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ బాషా, మండల మైనార్టీ నాయకులు మోహియోద్దీన్ అలీ ఖాన్, కువైట్ సయ్యద్ బాషా, మాజీ సర్పంచ్ రాజేంద్ర ఆచారి, సీనియర్ నాయకులు కోసూరి చంద్రమౌళి, పివి నారాయణ, తెదేపా మహిళా నాయకురాలు స్వర్ణలత, జనసేన మండల అధ్యక్షుడు మండే కిషోర్, ఉపాధ్యక్షుడు ప్రభాకర్ ,బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రచందనం స్వాధీనం

**విశాలాంధ్ర-పీలేరు:** ఎర్రచందనంతో పాటు కారును కూడా స్వాధీనం చేసుకున్నామని పీలేరు డి ఎఫ్ ఓ సంచారదాళ విభాగం అధికారి జేవి.సుబ్బారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమకు అందిన రహస్య సమాచారంమేరకు సుండుపల్లి పరిసర ప్రాంతాల నుండి తమిళనాడు రాష్ట్రానికి అక్రమంగా ఎర్ర చందనం రవాణా చేయడం జరుగుతున్నదని అతి రహస్య సమాచారం మేరకు పీలేరు అటవీ శాఖ, ఎఫ్ఎస్పి పార్టీ రెండు బృందాలుగా ఏర్పడి మహల్ మరియు గుర్రంకొండ వద్ద తమ సిబ్బందిని ప్రత్యేక నిఘాల బృందాలుగా ఏర్పాటు చేశామని తెలిపారు. సుండుపల్లి నుండి అటువైపుగా వస్తున్న కారు అతివేగముగా వస్తున్నాడాన్ని తమ సిబ్బంది గమనించే లోపు కారు ఆపకుండా అతివేగముగా కలకడలోని మంగళపల్లి చీకటిలో కారు ఆపి డ్రైవరు, ఇంకొక వ్యక్తి పారిపోయాడని తెలిపారు. తమ సిబ్బందితో కారును తనిఖీ చేయగా అందులో ఆరు ఎర్రచందనపు దుంగలు 9 వాటి బరువు 180 కేజీలు ఉంటాయని కారుతో సహ ఎర్రచందనం విలువ 9 లక్షలు ఉంటుందని అంచనా వేశామని తెలిపారు. ఈ దాడిలో ఎఫ్ ఆర్ ఓ,ఎఫ్ ఎస్ వి వెంకటరమణ, ప్రతాప్, ఎఫ్బి ఓలు ప్రభు తేజ,వెంకటేష్, డ్రైవర్లు సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## బీసీవై కార్యకర్తలను చెప్పుతో కొట్టినందుకు ముగ్గురు సీఐలపై కేసు

**విశాలాంధ్ర - పుంగనూరు:**భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు బి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున మండలంలోని చదల గ్రామ సమీపాన ఒక ప్రైవేట్ స్థలంలో ధర్మ పోరాట బహిరంగ సభ ఏర్పాటు చేస్తుండగా పలమనేర్ డీఎస్పి పరిధిలోని ముగ్గురు సీఐలు రాఘవరెడ్డి కృష్ణమోహన్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బహిరంగ సభ ఏర్పాట్లు అడ్డుకొని బీసీవై పార్టీ నాయకులపై లాఠీచార్జ్ చేస్తూ సీఐలు బీసీవై పార్టీ కార్యకర్తలను చెప్పుతో కొట్టడం వలన బి సి వై పార్టీ నాయకులు రాష్ట్ర హ్యూమన్ రైట్స్ చైర్మన్ కు ఆధారాలతో శనివారం రోజున ఫిర్యాదు చేయడంతో ఆధారాలు పరిశీలించిన హ్యూమన్ రైట్స్ చైర్మన్ కేసు నమోదు చేయడానికి ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.

## ముస్లిం యువతికి బొజ్జల కుటుంబం ఆర్థిక సాయం

**విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:** నిరుపేద ముస్లిం యువతికి శనివారం బొజ్జల కుటుంబ సభ్యులు రూ.10వేలు ఆర్థికసాయం చేశారు. ఈనెల 2వ తేదీ శ్రీకాళహస్తి పట్టణం 22 వ వార్డు పరిధిలోని యన్టీఆర్ నగర్ లో బొజ్జల రిషితారెడ్డి ఆధ్వర్యంలో 'ఇంటింటికి మీ బొజ్జల' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలో నివాసముండే నిరుపేద ముస్లిం కుటుంబానికి చెందిన షేక్ బాబు, షేక్ హసీనా దంపతులు తమ కుమార్తె వివాహ ఏర్పాట్లలో ఎదుర్కొంటున్న ఇబ్బందులు తెలియజేశారు. ఆ పేద కుటుంబం ఆర్థిక సమస్యను అర్థం చేసుకున్న రిషితా రెడ్డి యువతి వివాహ ఖర్చుల నిమిత్తం రూ.10వేలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ సొమ్మును వారికి ఆ వార్డు టీడీపీ ఇంచార్జి నెమళ్ళూరు బుజ్జి, వార్డు అధ్యక్షులు పూల శేఖర్, బూత్ ఇంచార్జి చెంబేటి బాలయ్య, వార్డు కార్యదర్శులు సున్నా అనూష, షేక్ సులేమాన్, మెడూరు శివకుమార్ ద్వారా అందించారు.

## శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో జనవరి 14న భోగితేరు, 15న మకరసంక్రాంతి

**విశాలాంధ్ర-తిరుపతి** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో జనవరి 14న భోగితేరు, జనవరి 15న మకరసంక్రాంతి పర్వదినాలు జరుగనున్నాయి. జనవరి 14న భోగి పండుగ రోజున సాయంత్రం 5.30 నుండి రాత్రి 7 గంటల వరకు శ్రీ ఆండాల్ అమ్మవారు, శ్రీకృష్ణస్వామివారిని భోగితేరుపై కొలువుదీర్చి ఊరేగింపు నిర్వహిస్తారు.జనవరి 15న మకర సంక్రాంతి సందర్భంగా ఉదయం సంక్రాంతి తిరుమంజనం చేపడతారు. ఉదయం 6.30 గంటలకు ఆలయం నుండి చక్రత్తాళ్వార్ను ఊరేగింపుగా కపిలతీర్థంలోని శ్రీ ఆళ్వార్ తీర్థానికి వేంచేపు చేస్తారు. అక్కడ చక్రస్నానం అనంతరం ఆస్థానం చేపడతారు. సాయంత్రం 5.30 నుండి రాత్రి 7 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజస్వామివారు మాడ వీధుల్లో భక్తులకు దర్శనమిస్తారు.

# అంగన్వాడి వర్కర్ల సమ్మెకు అమర్నాథరెడ్డి మద్దతు

విశాలాంధ్ర - పలమనేరు : పలమనేరులోని అంగన్వాడీ వర్కర్ల సమ్మె లో మాజీ మంత్రి అమరనాథ రెడ్డి శనివారం పాల్గొని మద్దతు పలికారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ....అంగన్వాడి ఉద్యోగులు నిరసనలో న్యాయం ఉందని పనికి తగ్గ వేతనం అడిగి తీసుకోవడం వారి హక్కు ఉందన్నారు. పెరిగిన పని భారం పెరగని జీతాలతో సతమతమవుతున్న అంగన్వాడీ తల్లులు చాలా ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. ఆంధ్ర రాష్ట్రంలో అన్ని శాఖల ఉద్యో గులు సమస్యలతో సతమతమవుతుని రోడ్డెక్కి సమస్యల పరిష్కారానికి ప్రయత్నం చేసే పరిస్థితి కూడా ఈ రాష్ట్రంలో లేదని అన్నారు. చంద్రబాబు ప్రభుత్వ హయంలో అధికారులు సమస్యలతో రోడ్డెక్కితే మా నాయకుడు భయపడేవాడు అని జగన్ ప్రభుత్వం లో రోడ్డు ఎక్కడానికి అధికారులు భయపడే భయంకర స్థితి ఏర్పడిందన్నారు. మహిళలైనా మీరు పనికి తగ్గ వేతనానికై జగన్ పాలనపై పోరాటం చేయడం మీ ధైర్యానికి నిదర్శనం అన్నారు. మీ ధైర్యం ముందు ఎస్మాలు తుస్సుమనల్సిందే. మీ సమస్య పరిష్కారానికై టిడిపి మేనిఫెస్టోలో హామీ లభించేలా నా వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఏఐటి యుసి, ఇఫ్టియు, సమరసిల అంగన్వాడి కార్యకర్తలు తోపాటు జనసేన పార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## తిరుచ్చి వాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చిన కళ్యాణ వెంకన్న



విశాలాంధ్ర - చంద్రగిరి: శ్రావణం సందర్భంగా, శ్రీని వాసమంగాపురంలోని శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో లక్ష్మి భూదేవి సమేత స్వామి బంగారు తిరు చ్చిపై ఉంజల్ సేవ మరియు ఆలయ మాడవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు విశే షంగా పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ఏఈఓయమ్ గోపీ నాథ్, సూపరింటెండెంట్ తేనేపల్లి వెంకట స్వామి, టెంపుల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, ఆర్జితం ఇన్స్పెక్టర్ అనంబట్టు ధన శేఖర్, అర్చకులు : కె యస్ రాజు స్వామీ, రవి చంద్రన్ అధ్యాపక,డాక్టర్ ఉదయ్ తేజ స్వామీ పరిచారిక, మంకు చిరంజీవి జమేధర్ మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కేపీఎల్ మెగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

విశాలాంధ్ర - చౌడేపల్లి : ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగ పురస్కరించుకొని జరిగే కేపీఎల్ క్షత్రియ క్రికెట్ లీగ్ టోర్నమెంట్ దాదేపల్లె లో శుక్రవారం ప్రారంభమైంది. దివ్యశ్రీ సంస్థల అధినేత భాస్కర్ రాజు ఆధ్వర్యంలో ఐపీఎల్ తరహాలో గ్రామీణ ప్రాంతంలో క్రికెట్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. క్రికెట్ తో పాటు చౌడేపల్లి ఇండోర్ స్టేడియంలో కేపీఎల్ షటిల్ టోర్నమెంట్ పోటీలు మొదలయ్యాయి. పోటీలలో గెలుపొందిన ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి భారీ బహుమతులు అందజేయనున్నారు. దివ్యశ్రీ భాస్కర్ ,శ్రీనివాసరాజు,ఎన్ పురుషోత్తమ రాజు ఎం సుదర్శన రాజు తదితర ప్రముఖులు భారీ నగదు బహుమతితో పాటు ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ద్విచక్ర వాహనం లాప్ టాప్, ఎల్ఈడి టీవీ వంటి భారీ బహుమతులు అందజేయనున్నారు.

## శాస్త్రోక్తంగా ఆంజనేయ స్వామికి ఆకు పూజ

విశాలాంధ్ర - చౌడేపల్లి : స్థానిక కమల ఆంజనేయ స్వామి ఆలయంలో స్వామివారికి శాస్త్ర స్తోత్రముగా ఆకు పూజ జరిగింది. ఉదయాన్నే ఆలయ ప్రధాన అర్చకుడు వశిష్టాచార్యులచే కమలాం జనేయునికి విశేష అభిషేకము ,అలంకరణ గావించారు .స్వామి వారికి అత్యంత ప్రీతివంతమైన ఆకు పూజను నిర్వహించారు. విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు.

## జల్లికట్టు, కోడిపందెం, పేకాట నిర్వహిస్తే కఠిన చర్యలు :ఎస్ఐ రవి ప్రకాష్ రెడ్డి

విశాలాంధ్ర -పులిచెర్ల -కల్లూరు: పులిచెర్ల మండలంలో జల్లికట్టు కోడిపందెం పేకాట నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కల్లూరు ఎస్సై రవి ప్రకాష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సం క్రాంతి పండుగ సందర్భంగా గ్రామా ల్లో అసాంఘిక కార్యక్రమాలు నిర్వ హిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని అన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా కోడిపందెం పేకాట నిర్వహిస్తున్నట్లు ప్రజల దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. గ్రామాల్లోని ప్రజలు సంక్రాంతి పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్సై తెలిపారు.

## లక్ష్మీ నరసింహ స్వామికి శ్రావణ నక్షత్ర పూజలు



విశాలాంధ్ర-పులి చెర్ల-కల్లూరు: పులి చెర్ల మండలం దేవ ళంపేట శ్రీ లక్ష్మీనర సింహస్వామి ఆల యంలో శనివారం శ్రవణ నక్షత్రం లో స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. ఆలయంలో ఉదయం అర్చనలు పూజలు చేసి స్వామివారికి మహా నైవేద్యం సమర్పించారు. ఆలయంలో స్వామివారికి అభిషేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు అనంత కుమారాచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉభయ దారులుగా కొక్కువారిపల్లెకు చెందిన ధనుంజయ నాయుడు కుటుంబ సభ్యులు, నన్నూరి వారి పల్లె వాస్తవ్యులు చంద్రమౌళి నాయని వారు కుటుంబ సభ్యులు వ్యవహరించారు.పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

## విద్యార్థులు ఎప్పుడు ఇతరులకు ఆదర్శంగా ఉండాలి

విశాలాంధ్ర -సదుం : సదుం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1997 - 98 సంవత్సరం విద్యార్థులు ఎప్పుడు ఇతరులకు ఆదర్శంగా ఉండాలన్నారు . శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 1997-98 సంవత్సరపు పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా పలువురు తమ చదివిన పాఠ శాలలో కలియతిరి తరగతి గదులను పరిశీలించారు. అక్కడ ఉన్న ఏర్పాట్లను గురించి అడిగి తెలుసుకున్నారు పాఠశాలలో ఏదైనా సమస్యలు ఉన్నాయా అని పరిశీలించారు వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఈ పాఠశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థులను తాము ఆదుకునేందుకు కృషి చేస్తామని చెప్పారు. తాము ఈ స్థాయికి వెళ్లిన పెళ్ళెందుకు కృషి చేసిన ఉపాధ్యాయులను వారు ఈ సంద ర్భంగా గుర్తు చేసుకున్నారు.వాళ్ళకు చదువు చెప్పిన ఉపాధ్యాయలను గుర్తు చేసుకోన్నారు. కార్యక్రమంలో అందరూ కలిసి కేక్ కట్ చేసి ముందస్తు సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో ఆది,లోకా, మోహన్, రెడ్డి కిషోర్, ప్రవీణ్,నరేష్, సుబ్బు, సోము తది తరులు పాల్గొన్నారు.

## వేణుగోపాలస్వామి ఆలయంలో అన్నదానం

విశాలాంధ్ర - కార్వేటినగరం: కార్వేటినగరం ప్రసిద్ధి రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో టీటీడీ ఆలయ అధికారి సురేష్కుమార్ ఆధ్వర్యంలో ఎంపీపీ లతబాలాజీ కుటుంబ సభ్యులు శనివారం శ్రీవేణుగోపాల స్వామి ఆలయంలో 3 వందల మందికి అన్నదానం చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం టీటీడీ ఆలయ అధికారి సురేష్ కుమార్ మాట్లాడుతూ "పేదలకు అన్నదానం చేయడం అభినందనీయమన్నారు. ఇలా ప్రతి భక్తుడు ముందుకొచ్చి వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రతి శుక్రవారం, శనివారంలోనే కాకుండా దాతల ఇష్టానుసారం రోజూ నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో పాలు పంచుకోని తమ దాతృత్వాన్ని చాటుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మోహన్ మురళీ,వైఎస్సార్సీపీ సర్పంచ్లు ధనంజయవర్మ, ధనశేఖర్ వర్మ,జేసీఎస్ కన్వీనర్ పురంధర్. గోపి, మురగయ్య, టీటీడీ సిబ్బంది పలువురు పాల్గొన్నారు..

## చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు..సీఐ సత్యబాబు

విశాలాంధ్ర-వెదురుకుప్పం: సంక్రాంతి పండుగ సంబరాల్లో భాగంగా సంప్రదాయం, ఆనవాయితీ పేరుతో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని కార్వేటినగరం సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యబాబు హెచ్చరించారు. శనివారం వెదురుకుప్పం మండలంలోని మొండివెంగన పల్లి లో స్థానికులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి అంటే తెలుగు సాంప్రదాయాలకు నిలువుటద్దం అన్నా రు. తెలుగుదనం ఉట్టిపడేలా భోగి,మకర సంక్రాంతి,కనుమ పండుగలను ఇంటి ల్లిపాది ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవలన్నారు.జల్లికట్టు,కోడి పందేలు, జూదం వంటి వాటికి అనుమతులు లేవని,అలాంటి కార్యకలాపాలకు పాల్పడితే ప్రివెన్షన్ ఆఫ్ కువెల్టీ టు అనిమల్ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని తెలిపారు. జల్లికట్టు నిర్వహించే గ్రామాల్లో ఇప్పటికే అవగాహన ఇవ్వడంతో పాటు,నోటీసులు ఇచ్చినట్లు చెప్పారు.జల్లికట్టు,కోడి పందేలు,జూదం వల్ల కలిగే నష్టాలు గురించి అవగాహన కల్పించారు. ఏ ప్రాంతంలో అయినా ఇలాంటి కార్యకలాపాలు నిర్వహిస్తే డైల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై రమేష్ బాబు,పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నాటు సారా తయారీ కేంద్రాలపై దాడులు..

విశాలాంధ్ర- సోమల : సోమల మండలం లోని పొదల కుంట పల్లి పంచాయతీ కి చేరిన తుగడం వారి పల్లి పరిసరాల్లో అం దిన సమాచారం మేర కు సోమల ఎస్.ఐ. నరసింహులు, సిబ్బంది నాటుసారా తయారీ కేంద్రాల పై దాడులు నిర్వహించారు. ఈ దాడుల లో 400 లీటర్ల సారా ఊటను ధ్వంసం చేశారు. అనంతరం అమ్మకానికి సిద్ధం గా ఉన్న 20 లీటర్ల సారా ను స్వాధీనం చేసుకున్నారు. నింధితులను అదుపులో కి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# కే జి ఎఫ్ త్రీ సినిమాను చూపిస్తున్నారు

విశాలాంధ్ర - వెంకటగిరి: వెంకటగిరి పట్టణము నందు ఈ నెల 19వ తేదీ ""తెలుగుదేశం పిలుస్తుంది"" ""రా - కదిలిరా"" కార్యక్రమంలో భాగంగా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెంకటగిరి పర్యటన ఉన్నందున తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద విలేకర్ల సమావేశంలో పాల్గొని అనంతరం బహిరంగ సభ స్థల ప్రాంతమును మాజీ మంత్రివర్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పరిశీలించారు అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం మీద దుమ్మెత్తి పోశారు కే జి ఎఫ్ 1 2 సినిమాల ద్వారా మైనింగ్ ను ఏ విధంగా కొల్లగొట్టారో ఈ ప్రభుత్వం మైనింగ్ మాఫియా కు తోడ్పాటు అందించి కే జి ఎఫ్ త్రీ సినిమాను ప్రజలకు చూపిస్తున్నారని విమర్శించారు ల్యాండ్ మాఫియా సాండ్ మాఫియా లిక్కర్ మాఫియా నిర్వహిస్తూ వైసీపీ నాయకుల జేబులు నింపుతున్నారని ఎన్నికలు ఎదుర్కొనే శక్తి లేక చంద్రబాబును జైల్లోనే ఉంచి ఎన్నికలు నిర్వహించాలని ఉద్దేశంతోనే ఇటీవల రెండు మూడు కేసులను పెట్టించారని ఆరోపించారు దొంగ ఓట్లను ఏరువేసి నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించాలని ఇటీవల చంద్రబాబు పవన్ కళ్యాణ్ కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారని తెలిపారు భూ హక్కు చట్టం ద్వారా పేద ప్రజల భూములను దోచుకునే వైసీపీ నాయకులకు దోచి పెట్టాలని చూస్తున్నారని తెలుగుదేశం పార్టీ వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి తప్పకుండా వచ్చి వీళ్ళు చేసే రౌడీయిజానికి అరాచకాలను అడ్డుకొని శిక్షిస్తామని తెలిపారు. తెలుగుదేశం జనసేన కలిస్తే ఎదుర్కొనే శక్తి లేక అడ్డదారులు వెతుకుతున్నారని ఇరు పార్టీల కార్యకర్తలు వాటిని సమర్థవంతంగా తిప్పి కొడతారని తెలిపారు రాష్ట్ర ప్రజలు జగన్ పాలనతో విసుగు చెందారని అభివృద్ధి చేసే నాయకత్వంపై ఆశలు పెట్టుకుని ఎదురుచూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు పాల్గొన్నారు.